విశాలాంధ్ర



తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 22 డిసెంబర్ 2023 8పేజీలు

సర్వదర్శనం కౌంటర్లలో అంకితభావంతో విధులు నిర్వహించాలి : జేఈవో

విశాలాంధ్ర – తిరుపతి: వైకుంఠద్వార దర్శనం టోకెన్లను ఓర్పుతో, అంకితభావంతో భక్తులకు అందజేయాలని తిరుపతిలోని కౌంటర్లలో విధులు కేటాయించిన నోడల్ అధికారులకు, సిబ్బందికి జేఈవో సదా భార్గవి సూచించారు. తిరుపతిలోని శ్వేత భవనంలో గురువారం 400 మంది డెప్యుటేషన్ సిబ్బందిని ఉద్దేశించి జెఈవో మాటాడారు. డిసెంబరు 23 నుంచి జనవరి 1వ తేదీ వరకు వైకుంఠద్వార దర్శనం కోసం దేశవ్యాప్తంగా వచ్చే భక్తులకు నాలుగు లక్షలకుపైగా టోకెన్లు ఇచ్చేందుకు టీటీడీ విస్తృతంగా ఏర్పాట్లు చేసిందని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది విధులు నిర్వహించాలని కోరారు. భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు తదితర సౌకర్యాలను ఆయా కేంద్రాల్లోని నోడల్ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. భక్తుల ఆధార్ కార్డును ధ్రువీకరించుకుని తేదీల వారీగా వరుస క్రమంలో టోకెన్లు మంజూరు చేయాలని, తేదీలు, స్లాట్లు మార్చుకునే అవకాశం లేదని వివరించారు. తహసీల్దార్లు,

2లో

ప్రత్యేక ఓటరు జాబితాను రూపొందించాలి

యువ ఓటర్ల నమోదు పై దృష్టి పెట్టాలి : పోలా భాస్కర్

విశాలాంధ్ర – తిరుపతి : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం – 2024 లో భాగంగా ఓటరు జాబితాను అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, జాబితా రూపొందించడంలో చిన్న పొరపాటు కూడా జరగరాదని కమిషనర్ కళాశాల విద్య మరియు జిల్లా ఎన్నికల రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ ఆదేశించారు. గురువారం రాత్రి స్థానిక కలెక్టరేట్ లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం – 2024లో భాగంగా వివిధ అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో , ఈఆర్ఓలతో, ఇన్ ఛార్జ్ జెసి మరియు జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ తో కలసి అబ్జర్వర్ సమావేశమయ్యారు.సమావేశంలో ఇన్ ఛార్జ్ జెసి జిల్లాలో చేపట్టిన ఎస్ ఎస్ అర్ –2024 పై బి ఎల్ లు ఇంటింటి సర్వే, ప్రతి మండలానికి స్పెషల్ ఆఫీసర్ నియామకం చేసి పర్యవేక్షణ, రాండమ్ చెకింగ్, నోటీసులు, ఆర్డర్స్ వంటివి ఇవ్వడం, మల్టీ లెవల్ చెకింగ్ చేపట్టి జాబితా రూపొందించడం జరుగు తున్నదని

2లో

పార్లమెంటును రక్షించలేని పాలకులు

ప్రజలను ఎలా రక్షిస్తారు..?

141 మంది ఎంపీల సస్పెన్షన్ అప్రజాస్వామిక చర్య - 22న సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, లోక్ సత్తా పార్టీల నిరసన

26న ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి : సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి పిలుపు

విశాలాంధ్ర – గూడూరు : పార్లమెంటును రక్షించలేని పాలకులు ప్రజలనెలా రక్షిస్తారని సీపీఐ తిరుపతి జిల్లా కార్యదర్శి మురళి ధ్వజమెత్తారు. గురువారం గూడూరు పట్టణ సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ సమితి సభ్యులు, శాఖా కార్యదర్శుల సమావేశం ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలకు లకు మించిన నిరంకుశ పాలన దేశంలో కొనసాగుతోందన్నా రు. ఈ నెల 13న పార్లమెంటులో పొగ బాంబులతో బెంబేలెత్తించిన సంఘటనతో ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులకే రక్షణ లేదని తేలిపోయిందన్నారు. పార్లమెంటునే రక్షించని పాలకులు 139 కోట్ల ప్రజలను ఎలా రక్షిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటుకు రక్షణ కల్పించాలని నిలదీసిన 141 ఎంపీలను స్పెండ్ చేయడం బీజేపీ, ఆర్ఎస్ఎస్ నిరంకుశ పాలనను అద్దం పడుతోందన్నారు. భారతదేశ చరిత్రలో భారీ స్థాయిలో ఎంపీలను సస్పెండ్ చేసిన దాఖలాలు లేవన్నారు. ఈ విషయమై సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, లోక్ సత్తా పార్టీలతో కలిసి ఈ నెల 22న చేపట్టనున్న దేశ వ్యాప్త నిరసనలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మిచౌంగ్ తుఫాన్ తో తిరుపతి జిల్లా రైతులు, లోతట్టు ప్రాంతాల ప్రజలు సర్వం కోల్పోయారన్నారు. సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణతో కలిసి గూడూరు నియోజక వర్గంలోనూ

2లో

తాగు నీటికి ఇక్కట్లు

విశాలాంధ్ర – వరదయ్యపాలెం : మించోంగ్ తుఫాన్ ప్రభావం జనజీవనాన్ని అనుకోనివిధంగా అతలాకుతలం చేసిన విషయం అందరికీ తెలిసినదే అయినప్పటికీ తిరుపతి జిల్లా వరదయ్యపాళెం మండలంలో ఇంకా కూడా అధికారులను మించోంగ్ వీడలేదా...! లేక నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారా...అనే,అర్థం కాని పరిస్థితి ఉంది. మించోంగ్ తుఫాన్ వచ్చిపోయి వారాలు గడుస్తున్నా, మండల గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్ వంటి మౌళిక సదుపాయాలను మెరుగుపరచడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నట్లు తెలుస్తోంది .పెద్దపాండూరు గ్రామ పంచాయితీ లోని కుప్పడు తాగేలిలో త్రాగునీటికి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.త్రాగునీటికి వ్యవసాయ బోర్ల మీద ఆధారపడుతున్న పరిస్థితి ఉంది. కిలోమిటర్ మేర దూరం నుండి బిందెలతో త్రాగునీటని మోయలేక గ్రామస్తులు పడుతున్న భాదలు వర్ణనాతీతంగా ఉంది.మించోంగ్ తఫాన్ ప్రభావంతో విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ స్మరర్ మరమ్మత్తులకు గురికాగా, గ్రామస్తులే సొంతవ్యయంతో సరిచేసుకుని, విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు.అయితే త్రాగునీటి మోటార్ మరమ్మత్తులకు గురికావడంతో ఇక్కడ త్రాగునీటికి ఇబ్బందులు పడేటువంటి పరిస్థితి వచ్చింది.ఈ విషయమై సర్పంచ్ ను వివరణ కోరగా పెద్ద పాండూరు గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నది వాస్తవమేనని, మరమ్మ త్తులకు గురైన త్రాగునీటి మోటార్ ను త్వరలో సరిచేస్తా మని చెప్పారు.అయితే పంచాయితీ నిధులు

2లో

---- రోగులంటే ----

ఇంత నిర్లక్ష్యమా

క్యాంటిన్ కట్టారు వదిలేశారు - పట్టించుకోని పాలకులు, అధికారులు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : నాడు నేడుతో రోగుల కష్టాలు తీరిపోతాయని హామీలు గుప్పించారు.. వంద పడకల స్థాయిని పెంచుతున్నట్లు ఆర్భాటంగా ప్రకటించారు. కానీ స్థాయి పెంచారే కానీ కనీస సౌకర్యాలను మాత్రం మర్చిపోయారు. రోగులు కళ్లెదుటే కష్టాలు పడుతున్నా పాలకులు, అధికారులు కళ్ల అప్పగించి చూస్తున్నారే కానీ సమస్య పరిష్కారానికి మాత్రం చర్యలు తీసుకోలేకపోతున్నారు. సమస్యపై నిత్యం ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేని పరిస్థితి. తన దృష్టికి ఏదైనా సమస్య తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని చెప్పే పాలకులు ఇంత మంది ఇన్నిసార్లు సమస్యపై వినతులు ఇస్తునాన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అంతుబట్టడం లేదు.శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రి పట్టణానికి దూరంగా అయ్యలనాడు చెరువులో నిర్మించారు. నాడు వంద పడకలు ఉన్న దాన్ని నేడు నాడు నేడులో అభివృద్ధి చేశారు. ఏరియా ఆస్పత్రికి శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి నిత్యం అధిక సంఖ్యలో రోగులు వస్తుంటారు. వీరిలో దాదాపు అందరూ పేద కుటుంబాలకు చెందిన వారే ఉంటారు. అయితే ఇక్కడ రోగులకు భోజన సదుపాయం లాంటివి లేవు. ఏదైనా కావాలంటే పట్టణం లోపలకు వెళ్లాల్సి ఉంది. ఆస్పత్రి నుంచి ఆటోలో వెళ్లేందుకు రూ.40 నుంచి రూ.50 వరకు ఖర్చు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఉంది. భోజనం కోసం ఆటోలో అంత దూరం ఎలా వెళతారో ఆ మాత్రం ఆలోచన కూడా అధికారులకు లేకపోవడం గమనించదగ్గ విషయం. పైగా ఆస్పత్రి మార్గంలో రోడ్డు దారుణంగా ఉంది. కనీసం వీధిలైట్లు కూడా చాలా వరకు పనిచేయని పరిస్థితి. మహిళలు, వృద్ధులు వెళ్లాలంటే ఎంతో ఇబ్బంది ఆటోలో తప్ప నడిచి అంతదూరం వెళ్లి భోజనాలు తెచ్చుకునే పరిస్థితి లేదు. రోజుకు మూడు పూటల బయటకు వెళ్లి తెచ్చుకోవడం తమకు ఎంతో ఇబ్బందిగా మారిందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఆస్పత్రికి వస్తే భోజన ఖర్చులకే వందల రూపాయిలు అయిపోతున్నాయని దీంతో ఇబ్బంది పడుతున్నట్లు చెబుతున్నారు. పట్టించుకోని పాలకులు, అధికారులు..రోగుల పడుతున్న కష్టం గురించి పలుపురు

2లో

సిటీ ఆపరేషన్ సెంటర్, ఎం.ఎల్.సి.పి. నిర్మాణ పనులు

త్వరగా పూర్తి చేయండి

----- కమిషనర్ హరిత -----

విశాలాంధ్ర–తిరుపతి : తిరుపతి సిటీ ఆపరేషన్ సెంటర్ (సి.ఓ.సి), మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ (ఎం.ఎల్.సి.పి) భవనాల నిర్మాణ పనులు గడువులోపు సకాలంలో పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత అధికారులను ఆదేశించారు. నగరంలోని పాత మునిసిపల్ కార్యాలయం స్థానంలో స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్, రైల్వే స్టేషన్ సమీపంలో నిర్మిస్తున్న మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ భవన నిర్మాణ పనులను గురువారం ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ పాత మునిసిపల్ కార్యాలయం స్థానంలో స్మార్ట్ సిటీ నిధులతో సిటీ అపరేషన్ సెంటర్ నిర్మిస్తున్నారని అన్నారు. ఈ పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను, నిర్మాణ సంస్థ వారిని ఆదేశించడం జరిగిందన్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ భవనంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ సెంటర్ సీసీ కెమెరాల పర్యవేక్షణతో కూడి ఉంటుందన్నారు. ఇచ్చిన గడువు లోపు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అన్నారు. రైల్వే స్టేషన్ సమీపంలో స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ భవన నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు నిర్మాణాల

2లో

అంకితభావంతో విధులు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి) పోలీసులు క్యూలైన్లలో భక్తులను క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. మొత్తం టోకెన్లు పూర్తయ్యే వరకు అన్ని కౌంటర్లలో నిరంతరాయంగా జారీ చేస్తారని చెప్పారు.అనంతరం ఐటి జీఎం శ్రీ సందీప్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టోకెన్ల కేటాయింపు విధానాన్ని డెప్యుటేషన్ సిబ్బందికి వివరించారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు భాస్కర్ రెడ్డి, డాక్టర్ హరనాథ్ రెడ్డి, వెంకట్ర మణ, గోవిందరాజన్, రాజగోపాల్, ఆనందరాజు, పద్మావతి, భారతి, రామరాజు, ఇతర హెచ్‌ఓడిలు సుబ్రమణ్యం, ప్రశాంతి, డెప్యుటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు జాబితాను రూపొందించాలి

(మొదటి పేజీ తరువాయి) వివారించారు. స్వీప్ యాక్టివిటీ చేపడుతు న్నామని వివారించారు.ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ..రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి, రాష్ట్ర ఎన్నికల కమీషన్ నుంచి ఏవైనా ఫిర్యాదులు వస్తే వాటిని ఇ ఆర్ ఓ లు వెంటనే పరిష్కరించాలన్నారు.ఫామ్-6,7,8 క్లెయిమ్స్, అభ్యంతరాలకు సంబంధించి ఒకటికి రెండుసార్లు క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని, జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోనూ ఈఆర్వో లు, ఏఈఆర్వోల స్థాయిలోనే ఫామ్-6,7,8 దరఖాస్తుల విచారణలో ఎన్నికల కమిషన్ నిబం ధనలు తూచా తప్పకుండా పాటించాలని క్వాలిటీ డిస్పోజల్ వుండాలి అన్నారు . తొలగింపుకు సంబంధించి నోటీసులు ఇవ్వాలి అని తెలిపారు. నియోజకవర్గం వారీగా 2 శాతం కన్నా అధికంగా తొలగింపులు, 4 శాతం కన్నా అధికంగా చేర్పులు ఉంటే అవి సరైనవిగా ఉన్నాయా లేదా అనేది పూర్తిస్థాయిలో పరిశీలించాలన్నారు. ఓటర్ల జాబితాలో ఫోటోలు క్లియర్ గా వుండాలి, అలాలేని పక్షంలో ఫారం 8 తో ఫోటో సేకరించి ఇసి వెబ్‌సైట్‌లో అప్ లోడ్ కావాలన్నారు. పి డబ్ల్యు డి ఓటర్లు, ఎన్ ఆర్ ఐ ఓట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈనెల 26వ తేదీ నాటికి క్లెయిమ్స్, అభ్యంతరాలను డిస్పోజ్ చేయాలన్నారు. బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి వ్యక్తిగతంగా దరఖాస్తులను పరిశీలన చేయడం జరిగింది, ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఓటరు జాబితాను రూపొందించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫోటో సిమిలర్ , డుప్లికేట్ ఓట్ల పరిశీలన వంటివి జాగ్రత్త గా పరిశీలించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు ర్యాంపు లు వుండేలా చూడాలని అన్నారు. ఇంటర్ స్టేట్ డిస్ట్రిక్ బార్డర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఇతర రాష్ట్రాల ఓటర్లు లేకుండా దృష్టి పెట్టాలని తెలిపారు. ఎపిక్ కార్డుల పంపిణీ ఓటర్లకు త్వరగా అందాలని అన్నారు. యువ ఓటర్ల సంఖ్య నమోదు జిల్లాలో తక్కువ వుంది నమోదు పై దృష్టి పెట్టాలని బి ఎల్ లను మరోసారి పరిశీలించే లా చేపట్టేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక కమీషనర్ హరిత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కోదండ రామిరెడ్డి, శ్రీనివాసులు, ఆర్డీఓ లు నిశాంత్ రెడ్డి, రవి శంకర్ రెడ్డి, కిరణ్ కుమార్, చంద్ర ముని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆమ్ ఆద్మీ -రాజేష్ రాయల్, టిడిపి- సుధా రెడ్డి, కాంగ్రెస్ -రవి, వై ఎస్ ఆర్ సి పి చంద్రమోహన్ రెడ్డి, బి జెపి పురుషోత్తం నాయుడు ఎ ఇ ఆర్ ఓ లు వెంకటరమణ, జరీనా బేగం, శిరీష, కలెక్టరేట్ కార్యాలయ ఎన్నికల సూపర్ న్టెండెంట్ చంద్ర శేఖర్, తదితరుల పాల్గొన్నారు.

ప్రజలను ఎలా రక్షిస్తారు..?

(మొదటి పేజీ తరువాయి) మిచౌంగ్‌ప్రభావిత ప్రాం తాలను పరిశీలించామన్నారు. అధికారులు కేవలం బియ్యం, 2,500 రూపాయల నగదును మాత్రమే బాధితులకు అందించా రన్నారు. దెబ్బతిన్న ప్రాంతాలను సీఎం స్వయంగా పరిశీలించినా నేటికీ పరిహారం అందించకపోవడం దారుణమన్నారు. నష్టపోయిన రైతుకు ఎకరానికి 35వేలు, కూలిపోయిన ఇళ్లకు 5 లక్షల రూపా యలు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26న సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని సమితి సభ్యులతోపాటు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో వాడ వాడలా ఎర్రజెండా రెపరెప లాడాలన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో సీపీఐ ఆవిర్భవించిందన్నారు. అప్పటి నుండి పేద ప్రజల పక్షాన ఉంటూ అనేక రాజీలేని పోరాటాలు సాగించిందన్నారు. స్వాతంత్ర్య సమరంలో సీపీఐ అగ్రభాగాన ఉంటూ పోరాడిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలోనూ కీలక పాత్ర పోషించిందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం అమలు సీపీఐతోనే సాధ్యమైందన్నారు. అలాగే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుకు పోరాడినట్లు తెలిపారు. 26న జిల్లా వ్యాప్తంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, చిల్లకూరు మండల కార్యదర్శి గుండాల రమేష్, గజరీ వ్యాపారుల సంఘం తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి షేక్ అల్లా బక్షు, ఏఐటీయూసీ నియోజకవర్గ కన్వీనర్ కే. నారాయణ, ఎంబేటి చంద్రయ్య, ఏఐవైఎఫ్ నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, సీతా భాస్కర్, ఆటో శ్రీనివాసులు, విజయ మెడికల్ మురళి, చెన్నయ్య, భాస్కర్, బి. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఇంత నిర్లక్ష్యమా

(మొదటి పేజీ తరువాయి) స్థానికులు ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంటు దృష్టికి తీసుకెళ్లారు. తాము రోజుకు మూడుసార్లు ఆటోలో వెళ్లి భోజనాలు తెచ్చుకుంటున్నామని వెంటనే క్యాంటిన్ తెరిపించి ఇబ్బందులు లేకుండా చూడాల్సిందిగా కోరారు. అయితే ఆమె దీనిపై స్పందించిన దాఖాలాలు లేవు. పలుమార్లు వినతి ఇచ్చిన ప్రయోజనం లేకపోవడంతో స్థానిక ప్రజాప్రతినిధి వద్దకు వెళ్లి సమస్య పరిష్కరించాల్సిందిగా కోరారు. ఆయన సూపరింటెండన్ను వెంటనే సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని వెంటనే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆమె ఆయనకు హామీ ఇచ్చారు. అయితే హామీ ఇచ్చి రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు క్యాంటిన్ గురించి పట్టించుకునే నాదుడు లేకుండా పోయారు. రోగులు నిత్యం ఇబ్బందులు పడుతున్నా పాలకులు సైతం ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పాలకులు స్పందించి వెంటనే క్యాంటిన్ తెరిపించి రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

త్వరగా పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి) పద్ధ భవన నిర్మాణ ప్లాన్ ను పరిశీలించి, ప్లాన్ కు అనుగుణంగా పనులు చేయాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులకు, ఏఈకామ్ ప్రతినిధులకు సూచనలు చేస్తూ పనులు ఆలస్యం కాకుం డా వేగవంతం చేసేందుకు ప్రతిరోజు పర్యవేక్షిం చాలని, పనులు పూర్తి అయ్యేంతవరకు ప్రతిరోజు రిపోర్టును తనకు ఖచ్చితంగా అందజేయాలని ఆదేశాలు జారి చేశారు. అలాగే నిర్మాణ సమ యంలో నాణ్యత ప్రమాణాలను ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షిం చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ చంద్ర శేఖర్, డి.ఈ. విజయకుమార్ రెడ్డి, ఏఈకామ్ సంస్థ ప్రతినిధి బాలాజీ, అనిల్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటికి ఇక్కట్లు

(మొదటి పేజీ తరువాయి) గ్రామ అభివృద్ధికి ఏవిధంగా ఖర్చుపెట్టారు, నిల్వ ఉన్న నిధులు ఎంతమొత్తంలో ఉన్నాయి. వాటితో పంచాయితీ లోని సమస్యలును ఏవిధంగా పరిష్కరిం చాలో దాదాపు సర్పంచ్ లకు అవగాహన లేకపోగా, ప్రజలు అయ్యా మా సర్పంచ్ అమాయ కుడు, పాపం సర్పంచ్ ఆయనదె ముస్నది ఈ గవర్నమెంట్ ఇంతే, మా గ్రామానికి సిఎం జగనన్న ఖనీసం మంచినీళ్ళు, మౌళిక సదుపాయాలు కల్పించలేని విధంగా పాలన చేస్తున్నాడని గ్రామస్తులు వాపోతున్న పరిస్థితి ఇక్కడ కనిపిస్తోంది.సర్పంచ్ ల అమాయకత్వం సంబంధిత పంచాయితీ అధికారులకు వరంగా మారిందనే చెప్పవచ్చు. పనులు చేయకనే బిల్లులు పాస్ చేసుకోవడం, గ్రామాల్లో సమస్యలను గుర్తించక పోవడం, పరిష్కార మార్గాలు చూపకపోవడం ఇలా చెప్పుతూ పోతూ ఓ పూలందేవి నానావతిగా పంచాయితీ అధికారులు వ్యవహరిస్తున్నారనే తెలుస్తోంది.మరీ ప్రధానంగా గ్రామ పంచాయితీ కార్యాలయాల్లోని గాని, గ్రామ సచివాలయాల్లో గాని ఆయా గ్రామ పంచాయితీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎంత మొత్తాల్లో నిధులు మంజూరు అయ్యాయి, వాటిని ఏవిధంగా ఖర్చు పెట్టారు, గ్రామ పంచాయితీలో వసూలు అవుతున్న పన్నులు తాలుకా వివరాలు ప్రజలకు తెలిసేలా సమాఛార బోర్డులు ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. వరదయపాళెం మండల గ్రామాల్లో దాదాపు ఇదే పరిస్థితి ఉన్నట్లు సమాఛారం.ఇకనైనా జిల్లా అధికారులు చొరవ చూపి వరదయ్యపాళెం మండల గ్రామాల్లో ఖనీస మౌళిక సదుపాయాల కల్పన దృష్ట్యా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అయోధ్య రాముని అక్షింతలు మీ ఊరిలో..

విశాలాంధ్ర - సోమల : శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయినా అయోధ్య నుంచి శ్రీ రామచంద్ర మూర్తి పాదాల చెంత నుంచి అక్షింతలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము కందూరు నందు ఉండు రామాలయం చెంతకు అక్షింతలు చేరాయని ఆలయ అర్చకులు తెలిపారు. ఆ అక్షింతలను సోమల మండలంలోని సుమారు పది గ్రామాలకు అక్షింతలు చేరవేయుచుటకు 250 కేజీలు బియ్యం సేకరించి ఆవు నెయ్యి సేకరించి అక్షింతలు పెంపొందించి అయోధ్య నందు రామలయము చిత్రపటం మరియు అక్షింతలు ఏమి చేయవలెను అనే ఒక కరపత్రము కలిపి అన్ని గ్రామాలకు ఆయా రామాలయాలకు లేదా ఊరి పెద్దలకు ఈ యొక్క అక్షింతలు చేరవేయడం జరిగినది ఈ అక్షింతలను జనవరి 22వ తారీకు నాడు ఆలయ ప్రతిష్టాపన రోజు అందరూ శ్రీరామనవమి జరుపుకున్నట్లుగా ఆరోజు జరుపుకొని ఆ అక్షింతలను తల మీద పెట్టుకొని శ్రీరామచంద్రుని ఆశీర్వాదం పొందవలసినదిగా కోరడమైనది ఈ కార్యక్రమానికి పుంగనూరు నుంచి కుమార్ విచ్చేసి ఉన్నారు .వీరి ఆధ్వర్యంలో చిత్తలూరు సురేష్ బాబు ప్రసన్న లక్ష్మి సుజాతమ్మ లక్ష్మి ఉమా కందూర్ ఆర్యవైశ్య మహిళా మండలి వారుసత్రశాల నరేంద్ర గుప్తా పరమల పుట్టి నాగభూషణం మనోజ్ మంజు నాగేంద్ర రెడ్డి రామ్ కరణ్ లక్ష్మీపతి రెడ్డి గాలి సురేష్ రెడ్డి మలిరెడ్డి వివిధ గ్రామాల నుంచి విచ్చేసినటువంటి ఆయా ఊరే ప్రతినిధులు అందరూ ఈ శోభాయాత్ర నందు పాల్గొని జయప్రదం చేశారు.

ఘనంగా రైల్వే పెన్షనర్స్ దినోత్సవం

పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించండి

విశాలాంధ్ర - రేణిగుంట : రైల్వే పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించండని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేసిన రేణిగుంట రైల్వే పెన్షనర్స్ అసోసి యేషన్. రేణిగుంట రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైల్వే పెన్షనర్స్ దినోత్సవంను గురువారం యం. పి.డి. ఓ. కార్యాలయములోని మీటింగ్ హాలులో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా విచ్చేసిన సి ఆర్ ఎస్ రైల్వే డాక్టర్ శ్రీమతి హిమజ , ఎస్.బి.ఐ. శెట్టిపల్లి బ్రాంచ్ చీఫ్ మేనేజర్ పి శేఖర్ లు పెన్షనర్లనుద్దేశించి మాట్లా డారు. సికింద్రాబాద్ నుండి అల్ ఇండియా రైల్వే రిటైర్డ్ మెన్స్ ఫెడరేషన్ నాయకులు జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ , జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి శివకుమార్, జోనల్ సెక్రెటరీ పి యుగంధర్ , సెంట్రల్ ట్రెజరర్ ఎన్ ఆర్ సి రాజు, జోనల్ వైస్ ప్రెసిడెంట్ బి రామచంద్రుడు అడ్వకేట్ , వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు గుంతకల్ డివిజనల్ సెక్రెటరీ డాక్టర్ వి.సుంకప్ప పెన్షనర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్య డిమాం డ్లను తెలిపారు. జూన్ నెల 30 వ తారీఖున రిటైర్ అయిన ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలన్న కోర్టు ఆదేశాలను అమలు చేయాలని, అదనపు పెన్షన్ను 65 సంవత్సరాలు 5% , 70 సంవత్సరాలు 10%, 75 సంవత్సరాలు 15% , వెంటనే మంజూరు చేయాలని , కమ్యూని కేషన్ డబ్బును 15 సంవత్సరాల బదులు 12 సంవత్సరాలకే చెల్లించా లని, పెన్షన్ ఫిట్మెంట్ను 2.57 నుండి 3.6 గా పెంచాలని, పెన్షనర్లకు కూడా హౌస్ రెంట్ అలవెన్స్ మంజూరు చేయాలని, నిలిపివేయబడ్డ 18 నెలల డి ఏ ను వెంటనే చెల్లించాలని, సెకండరీ ఫ్యామిలీ మంజూరు చేయడంలో జాప్యం నివారించుటకు గాను పెన్షనర్ల తో మూడు నెలలకు ఒకసారి మీటింగ్కు జరపవలెనని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండు చేశారు. పాట్రన్ మరియు చీఫ్ అడ్వైజర్ డి సంజీవప్ప సభాధ్యక్షులుగా వ్యవహరించారు. బ్రాంచ్ చైర్మన్ కార్యక్రమాన్ని ప్రారంభించి సభను ఉద్దేశించి మాట్లాడారు. డివిజనల్ ప్రెసిడెంట్ మరియు రేణిగుంట బ్రాంచ్ కార్యదర్శి జి జయంత్ కుమార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రేణిగుంట ట్రెజరర్ ఏ అన్బు , సత్య రాజు , సి విజయ్ కుమార్ , జి రాజేంద్రప్రసాద్ , బి.చంద్రం , జి వెంకటయ్య , రామయ్య , కే.రంగయ్య, జ్ఞాన శేఖర్, శ్రీ పి.ఆర్‌రెడ్డి , యన్.డి రెడ్డి , రవీంద్ర బాబు, వి.రామమూర్తి, జై శ్రీరామ్ , రవిచంద్ర పాల్గొన్నారు.

అంగన్వాడీల వినూత్న నిరసన

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరిలో అంగన్‌వాడీల దీక్ష 10వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా వినూత్నంగా నిరసన తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారించాంటూ అంగన్వాడీ వర్కర్స్ చేపట్టిన దీక్షలు నిరవధి కంగా సాగుతున్నాయి. గురువారం సిఎం చిత్రపటాలతో బిచ్చాటన చేస్తూ నిరసన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీల పట్ల ప్రభుత్వం అవలంభిస్తున్న విధానం సరి కాదని కందారపు మురళి ధ్వజమెత్తారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం మొదటి నుంచి మొండి వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. అంగన్వాడీలకు నిర్బం ధాలు కొత్త కాదని జగన్మోహన్ రెడ్డి రాజకీయ జీవితం పది సంవత్సరాలైతే, అంగన్వాడీల ఉద్యోగ జీవితం 50 సంవ త్సరాలన్నారు. కొన్నాళ్లుగా చర్చల పేరుతో పేరుతో కాలయాపన చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు బరితెగించి అంగన్వాడీ కేంద్రాలకు తాళాలు వేసి సమ్మె చేస్తుంటే కనీసం అక్కా చెల్లెమ్మలు తోబుట్టువులు గుర్తుకు రాలేదా అని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడీల సమస్యల్ని పరిష్కరించి సమ్మె విరమింప చేసేటట్టు ప్రయత్నం చేయాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మోడల్ స్కూల్‌లో
8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర - యర్రవారిపాళ్యం: తిరుపతి జిల్లా యర్రావారి పాలెం మండలం లోని మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపాల్ శ్రీదేవి అధ్యక్ష తన 8 వ తరగతి విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రెండో ఏడాది కూడా ట్యాబ్ లు పంపిణీ కార్యక్రమము జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు బాగు కోసం ముఖ్యమంత్రి ఎన్నో పథకాలను ప్రవేశ పెడుతున్నారు.కావున విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసు కొని చదువు కోవాలని కోరారు. ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి-2 శ్రీ,సతీష్ బాబు ,మండల ప్రజాప్రతినిధులు అయిన సర్పంచ్ శ్రీ,సుబ్రహ్మ ణ్యం గారు,ఉప సర్పంచ్ వైఎస్ఆర్సిపి యువ నాయకులు,హేమంత్ ,నాగేశ్వరరావు ,ప్రత్యేక ఆహ్వానితులు చెంగల్ రెడ్డి ,మండల కన్వీనర్ ,నాగార్జున రెడ్డి ,పాఠశాల కమిటీ చైర్మన్ ,రవీంద్రనాథ్ రెడ్డి ,సభ్యులు ,సర స్వతి ,మరియు ప్రత్యేక ఆహ్వానితులు మాజీ ఎంపీపీ ,తలకోన మాజీ చైర్మన్,,రేవతి రెడ్డెప్పరెడ్డి,రాజారెడ్డి,క్రిష్ణ మూర్తి ,మరియు పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొ న్నారు.

గురుకుల పాఠశాలలో ట్యాబుల పంపిణీ



విశాలాంధ్ర -సదుం : సదుం మండలంలో ఉన్న మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని 8 తరగతి విద్యార్థులకు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి చేతుల మీదు గా ట్యాబులు పంపిణీ చేయడం జరిగింది .ఇందులో కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసులు రెడ్డి ,పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి ,మండల విద్యాశాఖ అధికారులు శ్రీరాములు, దామోదరం పాఠ శాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

శ్రీకాళహస్తిలో బీజేపీ ధర్నా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని బీజేపీ నేతలు డిమాండు చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం బీజేపీ నేతలు శ్రీకాళహస్తి విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ... రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం నాలుగన్నర ఏళ్లలో ఎనిమిది పర్యాయాలు విద్యుత్ చార్జీలు పెంచిందన్నారు. విద్యుత్ చార్జీల బాదుడుతో ప్రజలపై రూ. 1,723కోట్ల భారం అదనంగా పడిందన్నారు. ఈ ఛార్జీలు తగ్గించాలని ఆయన కోరారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు చంద్రప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండ్రిగ ఉమ, జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. డి. బాలాజీ, ఛానగణం శైలజ, జిల్లా ఉపాధ్య క్షులు కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, కూనాటి నాగరాజు, ధర్మారెడ్డి బొబ్బిలి రెడ్డి, వేదం కృష్ణయ్య, మండల ఇంచార్జిలు కుప్ప ప్రసాద్, మెండు బాల గురవయ్య యాదవ్, సెంజిగరం వెంకటర మణయ్య, సొట్ట సుకుమార్, వేముల తిరుపాల్ నాయుడు, మల్లికమ్మ, సుశీలమ్మ, పేరుబోయిన ధర్మయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శులు మద్దు వాసుయాదవ్, కోనేటి అయ్యప్ప, ఆర్కాడు వంశీ, కందాటి మునిరాజ, మోదుగుల నాగరాజు, పోలి సత్యనారాయణ, ఈడూరు సురేష్, గుండ్రజుకుప్పం సుబ్రమణ్యం, సుబ్రమణ్యం రాయల్, దాము రాయల్, గునకల వెంకటసుబ్బయ్య, మండల ఉపాధ్యక్షులు కండ్రిగ యతేంద్ర రెడ్డి, జాన్ మధుకర్, కొండ సురేఖ, లింగాబత్తిన గోపాల్, తానికొండ్ల భరత్ కుమార్ నాయుడు, సజ్జ హరీష్, హరీష్ రెడ్డి, సాయి, సంజీవ్, పునీత్, ఢిల్లీ, అస్సలాం, మురళి, మణి, రవి రాయల్, షేక్ అబ్దుల్లా, ప్రదీప్, చెందు, నాని, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాలసముద్రం : మండలంలోని బలిజికండిగా కూడలిలో జగన్మోహన్ రెడ్డి 50 వ జన్మదినం వేడుకలు డిప్యూటీ సీఎం కుమార్తె కృపా లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రతి పేదవాడు ఎంతో సంతోషంగా ఉన్నాడని ప్రతినిత్యం పేద ప్రజల కోసం ఆలోచించి పని చేసే ఏకైక సీఎం జగనన్న అని అన్నారు తర్వాత బలిజి కండిగ నుంచి పాలసముద్రం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి వైఎస్ఆర్ విగ్రహానికి పూల అభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో శివ ప్రకాష్ రాజు తులసి యాదవ్ అన్బలగన్ కేశవరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నాయకుడిని పరామర్శించిన మోహిత్ రెడ్డి

వైద్య ఖర్చులపై 50 వేల రూపాయల సాయం

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలం వై కాపా కు చెందిన ఉప్పరపల్లి మాజీ ఎంపీటీసీ వనజ కుమారుడిని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గురువారం పరామర్శించారు. వనజ కుమారుడు పృథ్వి కుమార్ ఇటీవల రోడ్డు ప్రమా దంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న మోహిత్ రెడ్డి ఉప్పరపల్లిలోని వారి నివాసానికి వెళ్లి పృథ్వి కుమార్ ను పరామర్శించి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్చుల నిమిత్తం 50 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక వైకాపా నాయకులు పాల్గొన్నారు.

త్రుటి లో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని ఈ రోజు జరిగిన ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలలో పాల్గొన్న 197 రామాపురంకు చెందిన మహిళలు పాసింజర్ ఆటోలో వెళుతుండగా పసుమంద గ్రామం వద్ద ఆటో అదుపుతప్పి రోడ్డు పక్కన కాలువలోకి బోల్తా పడింది ఈ ప్రమాదంలో ఎవ్వరికి ఎటువంటి హాని కలగలేదు ఆ ఆటో ప్రయాణికులు అందరూ కలిసి వేరే ఆటోలో తమ ఇళ్ళకి వెళ్లిపోయారు.

అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన ఎల్ఐసీ ఉద్యోగులు

సీఎం పుట్టినరోజు మానవహారంతో నిరసన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సీఐటీయూ, ఐఎఫ్టీయూ, ఏఐటీ యూసీ అనుబంధ సంఘాల అంగన్వాడీ నాయ కులు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం పదో రోజుకు చేరుకుంది. సీఐటీయూ అనుబంధ ఎల్ఐసీ యూనియన్ నాయకులు అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఎల్ఐసీ యూనియన్ కార్యదర్శి సురేష్ బాబు, అధ్యక్షులు సాయి సంయుక్తంగా మాట్లాడు తూ అంగన్వాడీలు తమ డిమాండ్ల సాధన కోసం విధు లను, కుటుంబాలను పక్కన పెట్టి పది రోజులుగా సమ్మెలో పాల్గొని పోరాటం సాగించడం అభినందనీయమన్నారు. అంగన్వాడీల సమ్మెకు అన్ని కార్మికుల సంఘాల నాయకుల మద్దతు ఉంటుందన్నారు. ప్రభుత్వం దిగొచ్చేవరకు అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. కాలానుగుణంగా పెరుగుతున్న నిత్యావసర ధరలకు, అంగన్వాడీల వేతనాలకు ఏం మాత్రం పోలికే లేదన్నారు. అంగన్వాడీలకు ఉద్యోగ, ఆరోగ్య, జీవిత భద్రత కల్పించేలా ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. పెన్షన్ సౌకర్యంతో పాటు, గ్రాట్యుటీ కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్త్రీ శక్తి తలచుకుంటే సాధ్యం కానిది ఏది లేదనీ, ప్రభుత్వం దిగిరాక తప్పదని స్పష్టం చేశారు. అనంతరం అంగన్వాడీలు ర్యాలీగా వెళ్లి, ఏపీసీడ్స్ కూడలి వద్ద మానవ హారంగా ఏర్పడి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఓవైపు తాము పొట్ట చేత పట్టుకొని 'న్యాయం చేయండి జగనన్నా' అంటూ గుండెలు బాదుకుంటుంటే ముఖ్యమంత్రి జన్మదిన సంబరాల్లో మునిగితేలుతుండడం సిగ్గుచేటని అంగ న్వాడీలు మండిపడ్డారు. అంగన్వాడీల అన్ని డిమాండ్లను పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి యూనియన్ నాయకులు గోపీనాథ్, జహంగీర్, కృష్ణమూర్తి, సీఐటీయూ నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గంధం మణి, రాపూరు సుబ్రమణ్యం, సంక్రాంతి వెంకటయ్య, రేవతి, పుష్ప, సౌజన్య, సక్కుభాయమ్మ,స్వర్ణ,రాజా తదితరులు పాల్గొన్నారు.

జననేత జన్మదినం.. ఊరంతా సంబరం..!

- కేసీ పేటలో నోటు పుస్తకాలు పంపిణీ చేసిన చెవిరెడ్డి లక్ష్మీ
- ప్రతి గడపలో ఆత్మీయ పలకరింపు.

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : జననేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆ ఊరు అంతా సంబరాలు చేసుకున్నారు. తిరుపతి రూరల్ మండలం కేసీపేట పంచాయతీ పరిధిలో గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ నిర్వహించారు. ప్రతి గడపలో మహిళలు ఆత్మీయ స్వాగతం పలుకగా యువత జగనన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ జేజేలు పలికారు. అనంతరం గ్రామ పంచాయతీ సర్పంచ్ పిపాసి ఆధ్వర్యంలో కేక్ ఏర్పాటు చేయించి చెవిరెడ్డి లక్ష్మీ చేతులు మీదుగా కట్ చేయించారు.

ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విద్య సౌకర్యం :జడ్పీటిసి

విశాలాంధ్ర- పెళ్లకూరు:-మండలంలోని పెళ్లకూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన డిజిటల్ విద్యా విధానం అందించేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి కల్పించారని జెడ్పీటిసి నన్ను0 ప్రిస్కిలా తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేశారని జెడ్పీటిసి తెలియజేసింది. ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేయడం జరిగింది. సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పిల్లలందరూ హ్యాపీ బర్త్డే జగన్ మామ అంటూ థాంక్యూ మామ అని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలను నేడు నాడు కార్యక్రమాల్లో కింద ఎంతో అభివృద్ధి చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని జడ్పీటిసి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ విధి విధానం తీసుకొచ్చిన ఘనత ఒక జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని జడ్పీటిసి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, వైస్ చైర్మన్ సుధారాణి, డివి సత్రం ఎంఈఓ, మునిశేఖర్, అశోక్, ఎంఈఓ 2 శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి కౌశల్ క్విజ్ పోటీలలో సదుం గురుకుల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- సదుం : చిత్తూరు జిల్లా కార్వేటినగరం లో నిర్వహించిన జిల్లా ఉపాధ్యాయ శిక్షణ సంస్థ డిట్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి కౌశల్ భారత్ సైన్స్ ప్రతిభ పోటీలలో సదుం గురుకుల పాఠశాల విద్యార్థులు ఏ .మనీ (10 తరగతి), టి.రెడ్డి ప్రసాద్ (9 తరగతి),ఏ.లక్ష్మి దీపక్ (9 తరగతి) పాల్గొని ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరు 30వ తేదీ విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయిలో పాల్గొంటారు. వీరిని ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసుల రెడ్డి మరియు ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

పండుగ వాతావరణంలో

సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమాభివృద్ధికి కృషి చేసిన దార్శనికుడని తుడా చైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. సంక్షేమం, అభి వృద్ధిని రెండు కళ్లుగా భావించి నాలుగున్నరేళ్లుగా పాలన సాగిస్తు న్నారని, వచ్చే ఎన్నికల్లో ఆయనకు అండగా ఉందా మని పిలుపుని చ్చారు. సీఎం జగన్ జన్మదినోత్సవాన్ని నేడు తెలుగు ప్రజలు పండువగా జరుపుకుం టున్నారని తెలిపారు. గురువారం చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో సంబరాలు అంబరాన్నం టాయి. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ కూడలిలో సీఎం జగన్ జన్మదిన వేడుకలను గాంధీపురం సర్పంచ్ ఎం.లక్ష్మీశివ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహిం చారు.పార్టీ నాయకులు, కార్యకర్తల ఆనందోత్సాహాలతో పండుగ వాతావరణం నెలకొంది. కేక్ కట్ చేసిన మోహిత్ రెడ్డి నాయకులు తినిపించారు.జై జగన్ అంటూ నినాదాలు చేశారు.500మందికి అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

అంగన్వాడీల దీక్షలకు దాసరి జనార్ధన్ మద్దతు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణ వనం మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు దీక్షలు చేపట్టారు గత 10రోజు లుగా తమ సమస్యల పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న అంగన్వాడీ టీచర్లు మరియు వర్కర్లకు తన వంతు సాయంగా సత్యవేడు నియోజకవర్గ రాష్ట్ర వ్యవసాయ అధ్యక్షులు దాసరి జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో మడమతిప్పును మాట తప్పను నినాదాలు పలికి ఈ రోజుల్లో అంగన్వాడీ టీచర్లు కార్యకర్తలని రోడ్డుపాలు చేసిన ఈ ప్రభుత్వం న్యాయమైన కోరికలను తీర్చే వరకు పోరాడుతామని ఆయన పేర్కొంటున్నారు గత 10రోజులుగా తమ వేతనాలు పెంచా లని ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ వైసీపీ ప్రభుత్వం నిమ్మ కు నీరెత్తినట్లు వ్యవహరించడం ఆయనకు తగదని ఈ సభ ముఖంగా తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకురాలు మండల నాయకుడు ముని శంకర్ కెవి పురం నాయకుడు నాగరాజ్ అంగన్వాడి టీచర్లు వాణి పద్మావతి సుశీల సుబ్బలక్ష్మి జ్యోతి లతా మీనా అంజలి తదితరులు పాల్గొన్నారు.

జగన్ జన్మదినం సందర్భంగా పేదలకు అన్నదానం

ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి సి రాయులు

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక గాంధీ రోడ్ లోని డాక్టర్ వైయస్సార్ ప్రజా ప్రస్థానం సేవా ట్రస్ట్(రి), కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ (రీ) తిరుపతి వారి సంయుక్త ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 51 వ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. మొదటగా కేక్ కట్ చేసి అనంతరం 500 మంది పేద ప్రజలకు అన్నదానం వితరణ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి సి రాయలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 51 వ జన్మదినం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ముఖ్యమంత్రివర్యులు ఏ రాష్ట్రంలో కూడా చేయనన్ని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయడం వారి గొప్ప మనసుకు తార్కాణం అని అభివర్ణించారు. అలాగే గత నాలుగు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేస్తూ ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చేశారని, అలాగే విద్య వైద్య రంగాలలో రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లారన్నారు. వైద్యరంగంలో ఆరోగ్యశ్రీ పథకం ఎంతోమంది ప్రజలకు చక్కగా ఉపయోగపడు తున్నదని, విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తయారుచేసి మెరుగైన సౌకర్యాలు కల్పించి పేద విద్యా ర్థులకు మంచి విద్యను అందిస్తున్నారని చెప్పారు. ఈరోజు ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేస్తున్నారని, భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ విద్యారం గంలో ముందు వరుసలో ఉండా లని ముఖ్యమంత్రి సంకల్పించారని తెలియజేస్తూ, అన్ని రంగాలలో ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేస్తున్నారని తెలియజేశారు. అలాగే గత నాలుగు సంవత్సరాల నుండి డాక్టర్ వైయస్సార్ ప్రజాప్రస్థానం సేవ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ట్రస్టు డైరెక్టర్ రుద్రరాజు శ్రీదేవి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడుగా వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలియజేస్తూ, డాక్టర్ పి సి రాయలు చేస్తున్న నిరంతర సేవా కార్యక్రమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పొన్నాల చంద్ర, బండి మధుసూదన్ రెడ్డి, డాక్టర్ రెడ్డప్ప, గాదే సుబ్రమణ్యం రెడ్డి పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి సమన్వయంతో సేవలందించండి

- డెప్యుటేషన్ సిబ్బందితో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం

విశాలాంధ్ర-తిరుపతి : తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 23 నుంచి జనవరి ఒకటో తేదీ వరకు పది రోజులపాటు వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి సమన్వయంతో భక్తులకు సేవలు అందించాలని డెప్యుటేషన్ సిబ్బందికి టీటీడీ జేఈవో వీరబ్రహ్మం సూచించారు. తిరుమల వైభోత్సవ మండపంలో గురువారం సాయంత్రం డెప్యుటేషన్ సిబ్బందితో జేఈవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ ఈ విశేష ఉత్సవాన్ని విజయ వంతంగా నిర్వహించేందుకు అనుసరించిన ప్రణాళికను తెలియ జేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని పర్యవేక్షక అధికారులకు సూచించారు. తిరుమలలో స్థాని కుల కోసం ఏర్పాటు చేసిన కౌంటర్లో వారి ఆధార్ కార్డులో తిరుమల అడ్రసును పరిశీలించిన అనంతరం ఉచితంగా సర్వదర్శనం టోకెన్లు జారీ చేస్తామన్నారు. ఈ సమావేశంలో టీటీడీ సీనియర్ అధికారులు, డెప్యుటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

జీ తెలుగులో మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ షో

విశాలాంధ్ర - తిరుపతి : వారం వారం సరికొత్త సినిమాలను అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరో బ్లాక్ బస్టర్ సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైందని ఆ ఛానల్ ప్రతినిధి చెప్పారు. కామెడీ అండ్ ఎమోషనల్ డ్రామాగా ప్రేక్షకులను మెప్పించిన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా టీవీ ప్రేక్షకుల ముందుకి రానుంది అన్నారు. టాలీవుడ్ స్వీటీ అనుష్క శెట్టి, టాలెంటెడ్ హీరోనవీన్ పోలిశెట్టి నటించిన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి డిసెంబర్ 24, ఆదివారం సాయంత్రం 6 గంటలకు, జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు.మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి కథ లండన్‌కు చెందిన మాస్టర్ చెఫ్ అయిన అన్విత రవళి శెట్టి (అనుష్క శెట్టి పాత్ర) జీవితం చుట్టూ తిరుగుతుందని, పెళ్లి కాకుండానే తల్లి కావాలని నిశ్చయించుకుని, స్టాండప్ కమెడియన్ సిద్ధు పొలిశెట్టి (నవీన్ పోలిశెట్టి)ని తన బిడ్డకు తండ్రిగా ఎంచుకుంటుందని, అన్విత ఉద్దేశం తెలియని సిద్ధూ ఆమెతో ప్రేమలో పడతాడు. ఆమె ఉద్దేశాల గురించి తెలుసుకుని షాక్ అవుతాడు. సిద్దూ అన్విత నిర్ణయానికి అంగీకరిస్తాడా? అన్విత ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణమేమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందేనని చెప్పారు.

విద్యార్థులు కు ట్యాబులు పంపిణీ

విశాలాంధ్ర -బాలాయపల్లి : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డిజిటల్ విద్యా విధానం ప్రాథమిక దశ నుండే అందించేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి ఉచితంగా ట్యాబు లు పంపిణీ చేస్తున్నారని వైస్సార్సీపీ మండల అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి అన్నారు..గురువారం వెంగమాంబ పురం జడ్పీ హైస్కూల్ లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్ లు పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న ఆయన , మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచి ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన, డిజిటల్ మౌలిక వసతులు కల్పించారని వెల్లడించారు. బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకుని చదువుకున్న పాఠశాల కు, పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థుల కు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ బావపల్లి వెంకటసుబ్బయ్య, నాయకులు సుబ్బారాయులు నాయుడు, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

సైన్స్ తోనే అభివృద్ధి విజ్ఞానం విజయానికి సోపానం

విశాలాంధ్ర - పలమనేరు: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పలమనేరు డివిజన్ లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి పరీక్షలు వివిఆర్ కాంప్లెక్స్ లో విజయవంతంగా జరిగిందని సైన్స్ ఫలితాలు అందరికీ అందాలని రాష్ట్ర జె వి వి నాయకులుయుగంధర్ బాబు తెలిపారు. మొత్తం 42 టీములు 150 మంది విద్యార్థులుపాల్గొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల చైతన్య, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పీ.సీ బాబు, సుదర్శన చారి,గౌరవ అధ్యక్షులు శ్రీపురం సీతారామయ్య, ఉపాధ్యాయులు మునెప్ప మొదలియార్, విజయ్ కుమార్, వాసు,పురుషోత్తం, అరుణ, ముని రాజులు పాల్గొన్నారు. జిల్లా స్థాయికి ప్రభుత్వ పాఠశాలల నుండి గవర్నమెంట్ హై స్కూల్ పలమనేరు జడ్పీహెచ్ఎస్, జి ఎల్ ఎస్ ఫామ్, గంగవరం ప్రైవేటు పాఠశాలల నుండి యూనివర్సల్ పాఠశాల, వాణి విద్యాశ్రమం,విద్యార్థులు ఎంపికయ్యారు.

ఘనంగా ముఖ్య మంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- గుడిపాల : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గుడిపాల మండలము లో 10,000 మంది కి డ్వాక్రా మహిళలకు బట్టలను (చీరలు, ఫాంట్ షర్ట్ కిట్టులను) అందించిన ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి ఉచితంగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మహిళలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి తన ప్రత్యేకతను చాటుకున్నారని ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన పుష్కరించుకుని 10 కేజీల కేక్ ను కట్ చేసి ముఖ్య మంత్రి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యల పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రామచంద్రాపురం: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయ ఆవరణ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి భారీ కేక్ ను కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వ పాలన లో ప్రజా సంక్షేమ పథకాలు 99 శాతం అమలు చేస్తారని బడుగు బలహీన వర్గాలకు ఆపద్బాంధవుడై ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవే శారని రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వాదం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి మండల కన్వీనర్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు పల్లేటి ఢిల్లీ రాణీ భానుకుమార్ రెడ్డి,సర్పంచులు మురగయ్య,కాకర్ల వేణుగోపాల్ నాయుడు,గణపతి రెడ్డి డివిజన్ అధ్యక్షులు ముచ్చే లిభాస్కర్ రెడ్డి, చిట్టిబాబు నాయుడు , తాతిరెడ్డి వెంకటరెడ్డి,ఎంపీటీసీ కొట్టై చంద్రశేఖర్ రెడ్డి వైస్ఆర్సిపి నాయకులు భాస్కర్ యాదవ్, నాదెండ్ల గోపి నాథ్ చౌదరి,పుష్పకాంత్ రెడ్డి, మురళికృష్ణ రెడ్డి, నరేష్, కుమార్,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో..
మెరుగైన డిజిటల్ విద్యా విధానం
- చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర - రామచంద్రపురం : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డిజిటల్ విద్యా విధానం అందించేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి సంకల్పించారని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పేర్కొన్నారు. అందుకు ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేశారని వెల్లడించారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరై గురువారం రామచంద్రపురం మండలంలోని కేకేవీ పురం, కమ్మ కండ్రిగ, కుప్పం బాదూరు ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు హ్యాపీ హ్యాపీ బర్త్డే జగన్ మామయ్యా అంటూ పెద్దగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగన్ విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకొచ్చి భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేశారని కొనియాడారు. నాడు - నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని తెలిపారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, ప్రాథమిక స్థాయి నుంచి ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన, డిజిటల్ మౌలిక వసతులు కల్పించారని వెల్లడించారు. బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు, నివసించే ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మీ జగన్ మామయ్యే సీఎం గా వస్తారని తెలియజేశారు. ఉచిత ట్యాబ్ లు అందుకున్న విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కుప్పం బాదురు పాఠశాలలో విద్యార్థినులు తల్లిదండ్రులతో విచ్చేసి ట్యాబ్ లు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో కుప్పంబాదురు ప్రధానోపాధ్యాయురాలు సుజన కుమారి, జడ్పిటిసి ఢిల్లీ రాని భాను కుమార్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ మురగయ్య, ఎంపీటీసీలు చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, కృష్ణవేణి , డివిజన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, భాస్కర్ రెడ్డి, చిట్టి బాబు నాయుడు, నాయకులు గిరిధర్ రెడ్డి, వేణునాద్ రెడ్డి, మురళి రెడ్డి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ లు సురేష్, బాదూరు బాలయ్య, మండల, విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రామకుప్పం : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మండల వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా వైసీపీ సమన్వయకర్త చిత్తూరు ఎంఎల్సీ భరత్ అధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని వైయస్ ఆర్ సర్కిల్ వద్ద భారీ కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జెడ్పీటీసీ నితిన్, మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి, మాజీ ఎంపీపీ ఆరేళ్ల జయప్ప, తజమ్ముల్ , కేశవరెడ్డి , అబ్దుల్ ఘనీ, యశ్వంత్ రెడ్డి, నాగిరెడ్డి, అబ్దుల్లా, శ్రీనివాసులు రెడ్డి, మరియు మండల పరిధిలోని సర్పంచులు ఎంపీటీసీ లు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీ ఎత్తున తరలి వచ్చారు.

ప్రభుత్వం స్పందించి అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర- పలమనేరు : రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి మునిరత్నం,వేలాయుధం, డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 10వ రోజులో భాగంగా గురువారం సమ్మెకు సంఘీభావం తెలుపుతూ ప్రసం గించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... గత పది రోజుల నుండి డిమాండ్ల సాధన కోసం చేస్తున్న పోరాటానికి ప్రభుత్వం ఇంతవరకు స్పందించ కోవడం సరికాదన్నారు. సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యుటీ ఇవ్వాలని ఆదేశించి నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు పెడచెవిన పెడుతున్నాయో బహిరంగ ప్రకటన చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిగట్టుకొని నిత్యవసర సరుకులు విపరీతంగా పెంచడంతో చాలీచాలిని వేతనాలతో అంగన్వాడీలు ఎలా కుటుంబాలు పోషించాలో అర్థం చేసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం మినీ అంగన్వాడీలను మీ అంగన్ వాడీలుగా మార్పినట్లే ఆంధ్రలో కూడా రూపాంతరం చెందాలన్నారు. అంగన్వాడీల హక్కులను హరించకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణి ,శాంతి, రవికుమార్, ఆనంద , పార్థసారథి, చిలకమ్మా,పాల్గొన్నారు.

వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- పలమనేరు : స్థానిక పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ ఆధ్వ ర్యంలో అభిమానులు మరియు నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహి చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.దివంగత నేత డాక్టర్ వైయస్ ఆర్ సంక్షేమ పథకాలకు నాంది పలికితే, నేడు తండ్రికి తగ్గ తనయుడిగా జగనన్న రాష్ట్రంలో ఎనాడు లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. రానున్న రోజుల్లో మీ అందరి చల్లని ఆశీస్సులు దీవెనలు మన ప్రియతమ ముఖ్యమంత్రి జగనన్న మీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ముఖ్య మంత్రి వైఎస్ జగనన్న ఎల్లవేళలా సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని నియోజకవర్గంలోని వివిధ దేవాలయాల్లో పూజా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అనంతరం బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి మండి సుధా, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, సింగల్ విండో ప్రెసిడెంట్ రఘునాథ్,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి,గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, మున్సిపల్ వైస్ చైర్మన్లు గుల్జార్ రహీంఖాన్, రవి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు చన్నా కమల్,కిరణ్,రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు, టౌన్ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్, స్థానిక కౌన్సిలర్లు బి ఆర్ సి కుమార్,హైదర్,రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,మున్నా,ఈశ్వర్ రెడ్డి, కోదండరామయ్య,హేమంత్, షబ్బీర్, నాగరాజ్, శ్యాం సుందర్ రాజ్, క్యూ డి ఎస్ రాజేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: -పులిచెర్ల మండలం కల్లూరు లో గురువారం సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకొని కేక్ కట్ ముఖ్యమంత్రికి శు భాకాంక్షలు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జడ్పిటిసి మురళీధర్, ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి, సర్పంచ్ షూకూర్ , ఎంపీటీసీ రెడ్డి అహ్మద్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహ విద్యార్థుల నడుమ ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర - చిత్తూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం జెడ్.పి. చైర్మన్ జి.శ్రీనివాసులు(వాసు) మండల కేంద్రంలోని బాలికల వసతి గృహంలో విద్యార్థులతో కలసి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు. విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చదువు కు ఇస్తున్న ప్రాముఖ్యత, అలాగే కల్పిస్తున్న వసతులను వివరించారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో వి.కోట మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ .అక్మల్ బాషా మరియు వాసు అన్న యువ సైన్యం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చిత్తూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహంవద్ద భారీ కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం తో పాటు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ డైరెక్టర్ డా, బాలగురునాథ్, ఎంపిపి యువరాజ్, వైస్ ఎంపీపీ డాక్టర్ తమీం ఖాన్, రాష్ట్ర కార్యదర్శి పి. ఎన్. నాగరాజు, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి దవనం భక్త, జెడ్పి ముఖ్య సలహాదారు ఎస్. ఎ. గౌస్, మైనార్టీ నాయకులు సయ్యద్ షహమీర్, సర్పంచులు సుభాష్, చలపతి, ఎంపీటీసీలు చలపతి, మురుగేష్, నాయకులు భూపతి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

అంబారాన్నంటిన జగనన్న జన్మదిన సంబరాలు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో ని పెద్ద ఉప్పర పల్లి ,సోమల లో మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమల బస్ స్టాండ్ లో స్థానిక ప్రజాప్రతినిధులు అభిమానులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. తొలుత స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ ను కట్ చేసి ప్రజల కు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి. ఈశ్వరయ్య ,వైస్ ఎం.పి.పి.లు ప్రభాకర్ ,సయ్యద్ భాష లు సింగిల్ విండో చైర్మన్ డా. వెంకటేశ్వరరావు ,సీనియర్ నేతలు అమస మోహన్ ,నాగేశ్వరరావు వి.వి.రమణ ,బెంగళూరు సాంబయ్య ,శీలం భాస్కర్ బి.నాగరాజు ,చెన్నారాయప్ప వైకాపా అధ్యక్షుడు గంగధర రాయల్ ,మండల కన్వీనర్ మధుసూదన్ రాయల్ ,తహశీల్దార్ శ్యాంప్రసాద్ రెడ్డి ,ఎం.డి.ఓ.నాగరాజ ఎం.ఈ ఓ శివరత్నమ్మ ప్రధానోపాధ్యాయులు అధ్యాపకులు పాల్గొన్నారు.

తుఫాను బాధితులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మిచౌంగ్ తుఫాను వరద బాధితులకు ప్రభుత్వ ఆర్థిక సహాయంను గురువారం అందజేశారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనల మేరకు 28వ, 29వ వార్డు సందుగల బృందావన కాలనీ, జీకే రెడ్డి కాలనీ ప్రాంత వరద బాధితులకు ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ జ్ఞానాంబవారి మధు, రెడ్డిపల్లి మురళి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు తలపా దామోదరం రెడ్డి, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : పట్టణంలోని నగిరి వీధిలో స్టెప్ సంస్థ కార్యాలయం నందు డాక్టర్ ప్రమీలమ్మచే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నటువంటి 20 మందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నటువంటి 20 మందికి స్టెప్ సంస్థ కార్యాలయం నందు డాక్టర్ ప్రమీలమ్మ క్రిస్మస్, వైకుంఠ ఏకాదశి సందర్భంగా న్యూట్రిషనల్ సపోర్ట్ గా బియ్యం, చెక్కెర, చింతపండు, కందిపప్పు, నూనె, న్యూట్రిషనల్ పౌడర్,ఉద్దిపప్పు, రాగి పిండి, సేమియా, గోధుమపిండి, సోపులు ఇతర వస్తువులను అందించారు.. ఈ సందర్భంగా డాక్టర్ ప్రమీలమ్మ మాట్లాడుతూ మంచి పౌష్టిక ఆహారం తీసుకోవడం, సకాలంలో మందులు వాడడం వలన ఆరోగ్యంగా జీవించడం జరుగుతుందని తెలిపారు. మానసికంగా ధృఢంగా ఉండడంతో పాటు మంచి విశ్రాంతి, మంచి వ్యాయామం చేయడంతో మరింత ఆరోగ్యంగా జీవించగలమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టెప్ సంస్థ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, సిబ్బంది రమేష్, గాయత్రి, సురేష్, భాస్కర్, దేవేంద్ర, రోజా, కళావతి, సునీత ఇతరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం

విశాలాంధ్ర - పుంగనూరు:- పట్టణ పరిధిలో ఉన్న దాదాపు 500 మంది అయ్యప్ప స్వాములకు బైపాస్ రోడ్ లో గల అయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం రోజున వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంగారపు జయరాం తన సొంత నిధులతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వైసీపీ యువ నాయకులు రాజేష్, హేమంత్ స్వయంగా స్వాములకు అన్నం వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా గంగారపు జయరాం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు పట్టణం నుండిశబరిమలై వెళ్లే కొంతమంది స్వాములకు ప్రయాణ ఖర్చులతో పాటు ఉచిత వాహనం కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు.

శ్రీసిటీ-సిద్ధార్థ లాజిస్టిక్స్ పరిశ్రమలో అధునాతన "డ్రై పోర్ట్" సదుపాయం

విశాలాంధ్ర- సత్యవేడు:28 దేశాలకు చెందిన 210 పైచిలుకు పరిశ్రమలతో పారిశ్రామిక ప్రగతితో ముందుకుపోతున్న శ్రీసిటీతో పాటు, శ్రీసిటీ జంక్షన్ గా చెన్నై-తిరుపతి-నెల్లూరును కలుపుతూ ట్రై-సిటీ పారిశ్రామిక కారిడార్ కు కూడా వేగంగా అడుగులు పడుతోంది. దీంతో ఈ ప్రాంతంలో బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ నెలకొంది. ఫలితంగా అపోలో టైర్స్, హీరో మోటార్స్ వంటి కంపెనీల ఏర్పాటుతో పాటు ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్ రంగాలకు చెందిన పలు పరిశ్రమలు తమ ప్లాంట్ల స్థాపనకు మొగ్గుచూపుతున్నాయి. దీంతో కార్గో సేవలకు డిమాండ్ ఎక్కువవుతోంది. శ్రీసిటీ ద్వారా మాత్రమే అంతర్జాతీయ కార్గో ట్రాఫిక్ ఏడాదికి సుమారు 1,20,000 కంటైనర్లకు చేరుకుంది. చెన్నై, ఎన్నూర్, కట్టుపల్లి, కృష్ణపట్నంతో సహ కీలకమైన ఓడరేవుల అనుసంధానం ఉన్నప్పటికీ, కార్గోలను రవాణా చేయడంలో పలు సవాళ్లను ఎదుర్కోవలసివుంది, రవాణా సమయం, రవాణా ఖర్చులు పెరుగు తున్నాయి.కార్గో సేవలకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో శ్రీసిటీలో ఏర్పాటు చేసిన "డ్రై పోర్ట్" గా పిలువబడే ఇన్‌ల్యాండ్ కంటైనర్ డిపో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది.ఇది సమగ్ర లాజిస్టిక్స్ సెంటర్‌గా పనిచేస్తుంది. ఈ మేరకు సిద్ధార్థ లాజిస్టిక్స్ పరిశ్రమ డ్రై పోర్ట్‌ను నిర్వహించేందుకు అనుమతి పొంది, అధునాతన సదుపాయాలతో పెద్ద ఎత్తున కార్యకలాపాలను మొదలుపెట్టింది. సిద్ధార్థ లాజిస్టిక్స్ పరిశ్రమ దేశంలోని ప్రముఖ లాజిస్టిక్స్ సంస్థ.ఇది కాంట్రాక్టు లాజిస్టిక్స్, ఫ్రైట్ ఫార్వార్డింగ్, షిప్పింగ్, ప్రాజెక్ట్ లాజిస్టిక్స్, ట్రాన్స్‌పోర్టేషన్, డిస్ట్రిబ్యూషన్ వంటి అత్యాధునిక లాజిస్టిక్ సేవలలో ప్రత్యేకత కలిగి ఉంది, శ్రీసిటీ సెజ్, డీటీజెడ్లలోని దేశీయ, అంతర్జాతీయ కంపెనీల కార్గో అవసరాలను తీరుస్తుంది. అన్ని హంగులతో ఇన్‌ల్యాండ్ కంటైనర్ డిపో/డ్రై పోర్ట్ ఏర్పాటు కావడంతో, సమర్థవంతమైన దిగుమతి, ఎగుమతి కార్గో సేవలకు కేంద్రంగా గుర్తింపు పొందింది. శ్రీసిటీ మరియు పరిసర ప్రాంతాలలో వాణిజ్య కార్యకలాపాలను మరింత ప్రోత్సహిస్తోంది. డ్రై పోర్టు ద్వారా 150 కంపెనీలకు పైగా సేవలందిస్తోంది, ఏటా 7,500 కంటైనర్లు, 5,000 విమాన రవాణాలను నిర్వహిస్తోంది. అంతర్జాతీయ కార్గో రవాణా ఖర్చులను గణనీయంగా తగ్గించగల సామర్థ్యాన్ని ఇది కలిగి ఉందన్నారు.పర్యావరణ సుస్థిరత కోసం వీలైన మేరకు రాకపోకలను తగ్గిస్తూ, సమర్థవంతంగా లాజిస్టిక్స్ కార్యకలాపాలను నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో పేర్కొన్నారు. సిద్ధార్థ లాజిస్టిక్స్ విశేష పనితీరుతో 2020-2021 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి రూ. 16,000 కోట్ల కస్టమ్స్ సుంకం లభించిందన్నారు. శ్రీసిటీలోని అన్ని కంపెనీలు తమ దిగుమతి, ఎగుమతి కార్యకలాపాలను సిద్ధార్థ లాజిస్టిక్స్ డ్రై పోర్ట్ ద్వారా జరిపినట్లయితే, శ్రీసిటీ నుంచి ప్రభుత్వానికి ఆదాయం గణనీయంగా పెరుగుతుందని, శ్రీసిటీకి ప్రత్యేక గుర్తింపు దక్కుతుందన్నారు. అలాగే, సిద్ధార్థ లాజిస్టిక్స్ డ్రై పోర్ట్, ఇక్కడి పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరగటానికి దోహద పడుతుందని చెప్పారు.

వాడ వాడలా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిక :- మండలంలో వాడవాడల గురువారం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యానాథరెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్ఆర్‌సీపీ శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టారు. వైయస్ జగన్ జన్మదినం సందర్భంగాభారీ కేక్‌ను కట్ చేశారు. రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ ముని కృష్ణారెడ్డి, జే సి ఎస్ కన్వీనర్ అందెన భాస్కర్ రెడ్డి,జొన్నల గోపాల్ రెడ్డి, సురుటు పల్లి దేవస్థానం బోర్డు మెంబర్ అజయ్ కుమార్ రెడ్డి, బి ఎన్ కండ్రిగ పంచాయతీ సర్పంచ్ బి వెంకటమ్మ ఉపసర్పంచ్ కె ఎం రాజా, తులసీ యాదవ, వెంకటయ్య యాదవ్, కెతారి హరిప్రసాద్, దేవతా సంజీవయ్య, చలపతి, హరిబాబు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

కమ్మపల్లి లో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వెంకటగిరి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా డక్కిలి మండలం లోని కమ్మపల్లి సెంటర్ వద్ద జన్మదిన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పాల్గొని నాయకులతో కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్య వైద్యం కు జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక పాలన సాగిస్తున్నారు అన్నారు. ఇందులో భాగంగా ఆయన జన్మదిన సందర్భంగా ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్ పంపిణీ చేయడం శుభపరిణామం అని సూచించారు. రాష్ట్రం లో వై నాట్ వన్ 175కి 175 నినాదంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన అందిస్తున్నారు అన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – పాకాల : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం పాకాల మండలంలో తుడాచైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా స్థానిక పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా భారీ కేకు ఏర్పాటు చేశారు. జగన్ జన్మదిన వేడుకల కోసం పాకాల కు విచ్చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కి పెద్ద ఎత్తున బాణ సంచా పేల్చి ఘన స్వాగతం పలికారు .మొదటగా బిఆర్ అంబేద్కర్ , వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మోహిత్ రెడ్డి నాయకులతో కలసి కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. తరువాత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర-పులిచెర్ల- కల్లూరు:-పులిచెర్ల మండలం కల్లూరు,పులిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు గురువారం ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి ట్యాబ్ లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తులో విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాశీ ప్రసాద్,ఎంఈఓ లు సిద్ధరామయ్య, పోకల తాతయ్య,హెచ్ఎం శ్రీవాణి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు హేమ సుందర్ రెడ్డి,వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు నాద మునిరెడ్డి,సర్పంచులు షూకూర్, నటరాజ, ఎంపీటీసీ రెడ్డి అహ్మద్, మంజుల, ఏఎంసి ఉపాధ్యక్షులు నాగరాజ ప్రసాద్, వైసిపి నాయకులు రెడ్డి ఈశ్వర్ రెడ్డి, కోదండయ్య, ఉపాధ్యాయులు రాజేంద్ర ,వేణుగోపాల్, ప్రకాష్, వెంకటరమణారెడ్డి ,రఫీ, వీడీలు రాజశేఖర్ , విమల విక్టోరియా, రుక్మానాద, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయం మేయర్ ఛాంబర్ నందు ఘనంగా నిర్వహించారు. తిరుపతి నగం పాల సంస్థ మేయర్ డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, నగరపాల సంస్థ అధికారులతో కలిసి నగర మేయర్ డాక్టర్ శిరీష కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జననేత జగన్మోహన్ రెడ్డి 51 పుట్టిన రోజు జరుపుకోవడం చాలా సంతోషమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, కార్యదర్శి రాధిక, సూపర్నెంట్ రవి, నాగేంద్రబాబు, మేనేజర్ చిట్టిబాబు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పంట నమోదును కార్యక్రమం వేగవంతం చేయండి

విశాలాంధ్ర - పెళ్లకూరు:-మండలంలోని చావాలా పంచాయతీలో కొంతమంది రైతులను కలిసి పంట విషయంలో ఏదైనా లోటు పాటలు ఉంటే తెలియజేయాలని కోరారు. రైతులందరూ పంట నమోదు ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఎరువులు రైతు భరోసా కేంద్రంలో లభిస్తాయని తెలియజేశారు. పంటలకు తగిన టైం లో ఎరువులు మందులు వేసినట్లయితే ఎక్కువ దిగుబడి వచ్చి రైతు నష్టపోకుండా ప్రాణ హాని జరగకుండా ఉంటుందని తెలియజేశారు. పంట నష్టం జరిగినతో నష్టపరిహారం ఉంటుందని తెలియజేశారు. సున్నా వడ్డీతో పంట రుణాలు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుంది. మండలంలో ఏ పంచాయతీలో అయినా సమస్య ఉంటే ఏవో ప్రవీణ దగ్గరికి తీసుకు వచ్చినట్లు అయితే వెంటనే పరిష్కారం మార్గం జరుగుతుందని డిఏఓ ప్రసాదరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

న్యాయవాదుల రిలే దీక్షకు టిడిపి జనసేన మద్దతు

విశాలాంధ్ర - పుంగనూరు: -పట్టణ పరిధిలోని న్యాయవాదులు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన భూవాక్కు చట్టం 27ను రద్దు చేయాలని గత మూడు రోజులుగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలకు గురువారం రోజున టిడిపి జనసేన పార్టీ నాయకులు మద్దతు తెలుపడం జరిగింది ఈ సందర్భంగా టిడిపి జనసేన నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ ప్రభుత్వం వచ్చినప్పటినుండి అన్ని వ్యవస్థలను నాశనం చేసి వ్యవస్థలు కుదేలు చేయడం జరిగిందన్నారు రాష్ట్రంలో ఏ ఒక్కరు ఈ ప్రభుత్వం వల్ల బాగుపడిన వారు లేరన్నారు ఉపాధ్యాయులు అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులందరూ వారి హక్కుల కోసం ఏడేళ్ల కాలం పోరాటాలు చేయడం జరిగిందని ఇప్పుడు న్యాయవాదులు కూడా పోరాటం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడ ఆసూరి బాలాజీ రాయల్ మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి నాయకులు సి వి రెడ్డి పోలీస్ గిరి రామయ్య సద్దాం హుస్సేన్ ప్రసాద్ స్వామి జనసేన నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల రమణ పట్టణ అధ్యక్షులు నరేష్ మండల పార్టీ అధ్యక్షులు విరుపాక్షి తదితర టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలను పరిష్కారించాలి

విశాలాంధ్ర-కార్వేటినగరం : ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు మమత ఏఐటీయూసీ కార్యదర్శులు రాధమ్మలు డిమాండ్ చేశారు. పది రోజులుగా నేరావాదిక సమ్మె చేస్తుంది ప్రభుత్వం నుండి ఎలాంటి సంఘం నాయకులకు పిలుపు రాకపోవడం ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన పరిష్కరించే వరకు సమ్మె ఆగదు అన్ని హెచ్చరించారు.సుప్రీంకోర్టు నమోదు ప్రకారం నెలకు రూ.26 వేలు వేతనం ఇవ్వాలని,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పేర్కొన్నారు. సమ్మెకు వివిధ పార్టీల నాయకులు సంఘీభావం ప్రకటించడంపై వారికి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కార్వేటినగరం వెదురుకుప్పం, శ్రీరంగరాజపురం మండలలకు చెందిన అంగన్వాడి వర్కర్లు,హెల్పర్లు పాల్గొన్నారు.

పిల్లలకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుతుంది:ఎంఈవో

విశాలాంధ్ర పుంగనూరు: జన విజ్ఞాన వేదిక ద్వారా నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించ చేస్తుందని మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను గురువారం మండల కేంద్రంలో జెవివి పట్టణ కార్యదర్శి బి రామలింగప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు.

ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలను పరిష్కారించాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం : ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు మమత ఏఐటీయూసీ కార్యదర్శులు రాధమ్మలు డిమాండ్ చేశారు. పది రోజులుగా నేరావాదిక సమ్మె చేస్తుంది ప్రభుత్వం నుండి ఎలాంటి సంఘం నాయకులకు పిలుపు రాకపోవడం ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన పరిష్కరించే వరకు సమ్మె ఆగదు అన్ని హెచ్చరించారు.సుప్రీంకోర్టు నమోదు ప్రకారం నెలకు రూ.26 వేలు వేతనం ఇవ్వాలని,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పేర్కొన్నారు. సమ్మెకు వివిధ పార్టీల నాయకులు సంఘీభావం ప్రకటించడంపై వారికి కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కార్వేటినగరం వెదురుకుప్పం, శ్రీరంగరాజపురం మండలలకు చెందిన అంగన్వాడి వర్కర్లు,హెల్పర్లు పాల్గొన్నారు.

జనసేన-టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని ఆశీర్వదించండి

-వినుత కోటా



విశాలాంధ్ర-తొట్టంబేడు: రాబోయే ఎన్నికల్లో జనసేన-టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని ఆశీర్వదించాలని జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా విజ్ఞప్తి చేశారు. 'జనసేన విజయ యాత్ర- ఏపీ నీడ్స్ పవన్ కళ్యాణ్' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె తొట్టంబేడు మండలం కంచన పల్లి పంచాయతీలో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. వినుత ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు కొప్పాల గోపి, ప్రధాన కార్యదర్శి పేట చంద్ర శేఖర్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, నాయకులు తోట గణేష్, రవి కుమార్ రెడ్డి, శారద, చిరంజీవి, సురేష్, రాజేష్, మునెయ్య, గురవయ్య, లక్ష్మి, రాజ్యలక్ష్మి జనసైనికులు మురుగా, దినేష్, హేమంత్, సురేంద్ర, దుర్గ ప్రసాద్ , బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

వంటావార్పుతో అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర-చిత్తూరు : అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మె గురువారానికి పదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా చిత్తూరు కొండారెడ్డిపల్లి లోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు-ఏఐటియుసి ల ఆధ్వర్యంలో అంగన్వాడీలు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పది రోజులుగా అంగన్వాడీల సమస్యను పరిష్కారం వైపు ఆలోచించకుండా నిర్బంధముతో సమ్మెను విరమింప చేయాలని ఆలోచనలో ఉన్నారు. అలాంటి ఆలోచనలను అంగన్వాడీల ఉద్యమాన్ని చూసి వారి ఐక్యతను ప్రదర్శ న ప్రతిష్టను చూసి ప్రభుత్వ బుద్ధి తెచ్చుకోవాలని హెచ్చరించారు. అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రభుత్వ ప్రతిష్టను పెంచుతున్న అంగన్వాడి ఉద్యమంపై దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. అంగన్వాడీలకు సుప్రీంకోర్టు ఇచ్చి తీర్పు ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, ఐసిడిఎస్ లక్ష్యం నెరవేరడానికి ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా పిడి సమ్మెలో ఉన్న అంగన్వాడీలపై తప్పుడు ప్రచారాలకు దిగుతూ బెదిరింపులు పాల్పడడం మానుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కారం చేయడంలో చేతగాని జిల్లా అధికారి ఇప్పుడు మాత్రం విజిట్లు పేరుతో జిల్లా అంతా తిరగడం ఏమిటి అని ప్రశ్నించారు. ఐరాల, జీడి నెల్లూరు, బంగారుపాలెం, కుప్పం ,పుంగనూరు సిడిపివోలు తీరు మార్చుకోకపోతే భవిష్యత్తులో ప్రాజెక్టు కార్యాలయాలు ముట్టడి చేస్తామని హెచ్చరించారు. సమ్మె అయిన వెంటనే జిల్లా పిడి వ్యవహారం పై జిల్లా వీడీ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఐసిడిఎస్ సంరక్షణ కోసం పరోక్షంగా సహకరించాల్సింది పోయి అధికార పార్టీ రాజకీయ నాయకులను రెచ్చగొట్టి అంగన్వాడీల పై దౌర్జన్యానికి పాల్పడ్డారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పిడి, బెదిరిస్తున్న సూపర్వైజర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అంగన్వాడిల సమ్మెకు ఆటో యూనియన్ మద్దతు

విశాలాంధ్ర-తిరుపతి : అంగన్వాడి కార్మికుల సమ్మె 10 వ రోజుకు చేరుకుంది ఏఐటియుసి ఆటో యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా తిరుపతిలో తుడా ఆఫీస్ ఎదురుగా గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుండి ప్రదర్శనగా పాత మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న అంగన్వాడీ సమ్మె శిబిరానికి ర్యాలీగా వెళ్లి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యన్.న్ శివ మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికులు ఆదిపరాశక్తులను వారి పోరాటం జగన్మోహన్ రెడ్డికి గుర్తు లేకుండా ఉన్నదని చంద్రబాబు నాయుడుని ముప్పు తిప్పలు పెట్టి భాష్పవాయువుని గుర్రాలను రబ్బరు బుల్లెట్లను సైతం లెక్క చేయక హైదరాబాద్ తలదన్నే పోరాటాన్ని వారు గతంలో చేశారని అలాంటి పోరాటం ఆంధ్రప్రదేశ్లో మరోసారి వద్దని అంగన్వాడీ మహిళలతో జగన్మోహన్ రెడ్డి ఢీకొట్టడం అంటే ఆయన ఇంటికి వెళ్లడానికి సిద్ధమైనట్టేనని గుర్తుపెట్టుకోవాలని ప్రభుత్వం వేషధాలకు పోకుండా జగన్మోహన్ రెడ్డి ప్రత్యక్షంగా అంగన్వాడీ యూనియన్ నాయకులను పిలిపించుకొని ప్రధానమైన రెండు డిమాండ్లను పరిష్కరిస్తే సరిపోతుందని మాట తప్పని మడమ తిప్పని జగన్మోహన్ రెడ్డి గతంలో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ కన్నా వెయ్యి రూపాయలు జీతం పెంచి సుప్రీంకోర్టు చెప్పిన విధంగా గ్రాట్యుటీ చెల్లించి మాట నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కె. వై. రాజా,ఆటో యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు సురేష్, వెంకటేష్, మహిళా ఆటో యూనియన్ కార్యదర్శి ప్రమీల,కుమార్, గోవిందు, మురుగ, శేఖర్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించండి

విశాలాంధ్ర - రేణిగుంట : రైల్వే పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించండని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేసిన రేణిగుంట రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్. రేణిగుంట రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైల్వే పెన్షనర్స్ దినోత్సవంను గురువారం యం. పి.డి. ఓ. కార్యాలయములోని మీటింగ్ హాలులో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సి ఆర్ ఎస్ రైల్వే డాక్టర్ హిమజ , ఎస్.బి.ఐ. శెట్టిపల్లి బ్రాంచ్ చీఫ్ మేనేజర్ పి శేఖర్ లు పెన్షనర్లనుద్దేశించి మాట్లాడారు. సికింద్రాబాద్ నుండి ఆల్ ఇండియా రైల్వే రిటైర్డ్ మెన్స్ ఫెడరేషన్ నాయకులు జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి శివకుమార్, జోనల్ సెక్రెటరీ పి యుగంధర్ , సెంట్రల్ ట్రెజరర్ ఎన్ ఆర్ సి రాజు, జోనల్ వైస్ ప్రెసిడెంట్ బి రామచంద్రుడు అడ్వకేట్ , వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు గుంతకల్ డివిజనల్ సెక్రెటరీ డాక్టర్ వి సుంకప్ప పెన్షనర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్య డిమాండ్లను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రేణిగుంట ట్రెజరర్ ఏ అన్ను , సత్య రాజు , సి విజయ్ కుమార్ , జి రాజేంద్రప్రసాద్ , బి చంద్రం , జి వెంకటయ్య , రామయ్య , కే రంగయ్య, జ్ఞాన శేఖర్, శ్రీ పి.ఆర్ రెడ్డి , యన్.డి రెడ్డి , రవీంద్ర బాబు, వి రామమూర్తి, జై శ్రీరామ్ , రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

క్యాట్ రిజల్ట్స్ లో కౌటిల్య విద్యార్థులు ఆల్ ఇండియా టాపర్లు

విశాలాంధ్ర-తిరుపతి : దేశ వ్యాప్తంగా విడుదల చేసిన జాతీయ స్థాయి క్యాట్ (కామన్ అడ్మిషన్ టెస్ట్) రిజల్ట్స్ లో తిరుపతి ఎమ్.ఆర్. పల్లి వద్ద వున్న 'కౌటిల్య ఇన్స్టిట్యూట్' కి చెందిన దాదాపు 10 మంది విద్యార్థులు క్యాట్ లో జాతీయ స్థాయి టాప్ ర్యాంకులు సాధించారు. వీరిలో సియాద్రి చక్రధర్ కి ఆంధ్ర ప్రదేశ్ లో టాప్ స్కోర్ – 98 .63 పెర్సెంటైల్ సాధించాడు. ఈ విద్యార్థి తిరుపతి కౌటిల్య లో క్యాట్ కోసం గత ఒక సంవత్సరంగా లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొంటున్నాడు. ఇతని తో పాటు, కౌటిల్య కి చెందిన ఎమ్.గౌరీ శంకర్ రెడ్డి కు 93.46 స్కోర్ , కులశేఖరన్ రిషి వర్ధన్ – 90.65 , కె. సాయి కిరణ్ రెడ్డి – 84 .87, సి.భవ్య శ్రీ నిషిత–84 .50, అగిరాల హేమ చంద్ర – 82 .29 స్కోర్స్ సాధించారు. వీరితో పాటు మరి కొంత మంది విద్యార్థులకు మంచి పెర్సెంటైల్ స్కోర్స్ సాధించారు. ఈ క్యాట్ పరీక్షను ఐ.ఐ.ఎమ్ (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్)– లక్నో చే నవంబర్ 26 , 2023 న దేశవ్యాప్తంగా 375 సెంటర్స్ లో నిర్వహించగా 2 ,88000 (రెండు లక్షల ఎనభై ఎనిమిది వేల) మంది విద్యార్థులు రాసారు. ఈ 'క్యాట్ అనేది ఇండియా లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక 21 ఐ.ఐ.ఎం.(ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్) కాలేజీ లలో, ఐ.ఐ.టి లలో మరియు టాప్ బిజినెస్ స్కూల్స్ లో ఎం.బి.ఏ చేయటానికి అర్హత పరీక్ష. ఈ కాలేజీ లలో చదివిన వారికి సాధారణంగా లక్ష నుండి కోటి రూపాయల వరకు కూడా వార్షిక వేతనాలు లభించే అవకాశం ఉంటుంది .ఆంధ్ర ప్రదేశ్ నుండి జాతీయ స్థాయి ర్యాంకర్ల వివరాలు :మొదటి టాపర్ : సియ్యాద్రి చక్రధర్ క్యాట్ స్కోర్ : 98 .63 పెర్సెంటైల్ విద్య : బి.టెక్ – కంప్యూటర్ సైన్స్, ఫైనల్ ఇయర్ కాలేజీ : ఐ.ఐ.టి., తిరుపతి తండ్రి : ఎస్.వెంకట చలపతి,తండ్రి వృత్తి : కండక్టర్, ఆర్.టి.సి. (శ్రీ కాళహస్తి డిపో)రెండవ టాపర్ : ఎమ్.గౌరీ శంకర్ రెడ్డి క్యాట్ స్కోర్ : 93.46 పెర్సెంటైల్ విద్య : బి.ఎస్.సి. అగ్రికల్చర్ సైన్స్ – ఫైనల్ ఇయర్ కాలేజీ : ఎస్.వి.అగ్రికల్చర్ కాలేజీ, తిరుపతి తండ్రి : జ్ఞాన శేఖర్ తండ్రి వృత్తి : ఎల్.ఐ.సి. ఏజెంట్ మూడవ టాపర్ : కులశేఖరన్ రిషి వర్ధన్ క్యాట్ స్కోర్ : – 90.6 పెర్సెంటైల్ విద్య : బి.బి.ఏ – ఫైనల్ ఇయర్ కాలేజీ : ఆర్.సి.రెడ్డి డిగ్రీ కాలేజీ, తిరుపతి తండ్రి : కే.చంద్ర వినోదం తండ్రి వృత్తి : బిజినెస్ చక్రధర్ ఇంటర్వ్యూ : (మొదటి టాపర్) జీవిత లక్ష్యం : ఇండియా లోని టాప్ ఐ.ఐ.ఎం (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్)లు అయిన అహ్మదాబాద్, బెంగళూరు, కలకత్తా ల లో అడ్మిషన్ సాధించి ఇండియా లోని కార్పొరేట్ కంపెనీ లో టాప్ లెవెల్ మేనేజ్ మెంట్ ఉద్యోగం సాధించడం. ఎందుకంటే ఈ ఐ.ఐ.ఎం లు అనేవి ఇండియా లోనే కాకుండా ప్రపంచ వ్యాప్తం గా కూడా ప్రసిద్ధి చెందినవి. వీటిలో మేనేజ్ మెంట్ విద్య ద్వారా అత్యంత ఆధునాతన నిర్వహణ నైపుణ్యాలు , నాయకత్వ లక్షణాలు అంది పుచ్చుకోవచ్చు. తద్వారా దీర్ఘకాల భవిష్యత్తులో మనమే కొత్త కంపెనీలను స్థాపించవచ్చు కూడా. మన దేశం లో టాలెంట్ వున్న యువతతో జత కట్టి మన దేశ ఆర్థిక రంగంలో అనేక విప్లవాత్మక విజయాలు సాధించవచ్చు మరియు సమాజం లో యువతకు సహాయ పడి, వీలైనంత వరకు మార్గదర్శి గా ఉండాలని అనేది నా దీర్ఘ కాలిక లక్ష్యం. (శ్రీధర్ సలహా (డైరెక్టర్, కౌటిల్య, తిరుపతి) :క్యాట్ పరీక్ష చాలా మంది 'డిఫికల్ట్' పరీక్ష అని విద్యార్థులు భావిస్తారు. కానీ ఇది వాస్తవానికి 'డిఫరెంట్' పరీక్ష మాత్రమే. దీనికి కావాల్సింది విద్యార్థులు యొక్క తెలివి మాత్రమే కాకుండా తార్కిక ఆలోచనతో కూడిన ప్రేపరేషన్. రోజు 12 గంటలు చదవాల్సిన పరీక్ష కాదు కూడా. 6 నెలలు పక్కా ప్రణాళికతో , మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ జత చేసుకొంటే విద్యార్థులు సులభంగా మంచి క్యాట్ స్కోర్ తో ఐఐఎం లలో అడుగు పెట్టగలుగుతారు.ఇండియా లో చాలా మంది బి.టెక్ వాళ్ళు మాత్రమే ఈ క్యాట్ రాయాలి అనుకొంటారు. ముఖ్య విషయం ఏంటంటే గత కొన్ని సంవత్సరాలుగా ఐ.ఐ.ఎం లు 'తరగతి గదులలో వైవిధ్యం' అనే అంశం క్రింద సాధారణ డిగ్రీ విద్యార్థులైన బి.కామ్, బిఎస్సి ఛార్టర్డ్ అకౌంటెంట్ చదివిన విద్యార్థులకు బి.టెక్ కంటే కూడా ప్రాధాన్యత ఇస్తున్నాయి. బి.టెక్ చదివిన వారికన్నా పై గ్రూపు విద్యార్థులకు క్యాట్ లో తక్కువ స్కోర్ వచ్చినా కూడా ఐ.ఐ.ఎం లలో అడ్మిషన్ తో పాటు ఆఫర్ పలుకుతాయి. క్యాట్ ద్వారా ఎంబిఏ చేసేవారికి ఈ కాలేజీ ఫీజులు కాలేజీ క్యాంపస్ లోనే బ్యాంకులు చాలా సులభంగా విద్యా రుణాల రూపం లో ఎటువంటి ఆస్తి తనఖా లేకుండా మొత్తం ఫీజు చెల్లిస్తాయి. కాబట్టి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి.ఆత్మ విశ్వాసం, సానుకూల దృక్పథం మరి యు పట్టుదల వుండి మన దేశంలోని కార్పొరేట్ కంపెనీస్ లో అత్యున్నత స్థాయి మేనేజర్స్ లేదా మన ప్రధాన మంత్రి 'స్టార్ట్ అప్ ఇండియా' సహకారం తో కొత్త కంపెనీస్ , వినూత్నత వ్యాపార సంస్థలు స్థాపించాలనే ఆశయం వున్న అందరి విద్యార్థులకు ఈ క్యాట్ పరీక్ష రాసి ఐఐఎం లలో ఎంబిఏ చెయ్యవచ్చు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం-బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నాయకురాలు బొజ్జల రిషితారెడ్డి చెప్పారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె రాజీవ్ నగర్‌లో పర్యటించారు. బొజ్జల రిషితారెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ నగర్ లో ఉన్న సమస్యలు గురించి స్థానికులు వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, వార్డు నాయకులు కరీం, గురవయ్య, తులసి, సురేష్, ద్రాక్షాయణి, అమరావతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పండుగలా ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం శ్రీకాళహస్తిలో పండుగలా నిర్వహించారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు చేశారు. ఇందులో భాగంగా చిరు వ్యాపారులకు ఉచితంగా 120 తోపుడు బండ్లు అందజేశారు. జంగం కుల వృత్తులకు ఉచితంగా శంఖం, గంట...నాయీ బ్రాహ్మణులకు ఉచితంగా వృత్తి పరికరాలు... నిరుపేదలకు ఉచితంగా బంకులు... టైలర్స్ కు ఉచితంగా వృత్తి పరికరాలు... మార్కెట్లోని చిరు వ్యాపారస్తులకు ఉచితంగా గొడుగులు వితరణ చేశారు. ముందుగా బియ్యపు పవిత్ర రెడ్డి జగనన్న జన్మదిన సందర్భంగా ప్రభుత్వం తరపున 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, మిద్దెల హరి, జనార్ధన్ రావు పవర్, గుమ్మడి బాలకృష్ణయ్య, లోకేష్ యాదవ్, పగడాల రాజు, ఉన్నం వాసుదేవ నాయుడు, బర్రె హేమభూషణ్ రెడ్డి, ముత్యాల పార్థసారథి, చిట్టి వేలు జయ గోపాల్, చంద్రయ్య నాయుడు, రత్నం రెడ్డి, నందా, లక్ష్మీపతి ,పఠాన్ ఫరీద్, శ్రీవారి సురేష్, చందమామల కోటయ్య, గోపాల్, వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, మధురెడ్డి, దామోదర్ రెడ్డి, భరత్ రెడ్డి, కొండలి రమేష్, హంస మనోహర్, శివకుమార్ యాదవ్, పసల కృష్ణయ్య, సుబ్బరాయుడు, యుగంధర్ రెడ్డి, మునిరెడ్డి పాల్గొన్నారు.

పండుగలా ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తిరుపతి : విజయవాడలోనీ వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యాలయం వెలుపల జరిగిన పుట్టినరోజు వేడుకలలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి విచ్చేసి 500 కేజీల కేక్ ని కట్ చేశారు ఈ కార్యక్రమంలో సాంఘిక శాఖ మాత్యులు మెరుగు నాగార్జున లక్ష్మీపార్వతి ఎంపీ నందిగామ సురేష్ ఎమ్మెల్సీ అప్పి రెడ్డి ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ క్రిస్మస్ ఉట్టిపడేలా స్టార్ ఆకారంలో రూపొందించిన ప్రత్యేక పుష్పగుచ్ఛాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డికి బహూకరించి క్రిస్మస్ మరియు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాంఘిక శాఖ మాత్యులు మెరుగు నాగార్జున , రెవరెండ్ గ్యార హనోక్ , బిషప్ కౌన్సిల్ అధ్యక్షులు బిషప్ బాలరాజు, కార్యదర్శి బిషప్ వానాల డేవిడ్ కోశాధికారి బిషప్ విక్టర్ పాలు బిషప్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీలో పెద్ద మైలురాయి ఉచిత చికిత్స పరిమితి 25 లక్షలకు పెంపు

ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేదు:ఉచిత వైద్య చికిత్స పరిమితిని ఐదు లక్షల నుంచి 25 లక్షల రూపాయల వరకు పెంచడం ఆరోగ్యశ్రీ పథకంలో ఒక పెద్ద మైలురాయి వంటిదని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు.గురువారం సత్యవేడు పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి మునిరవికుమార్ పర్యవేక్షణలో పలువురు లబ్ధిదారులకు కొత్త ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ జరిగింది.ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి,జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి,సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్, దాసుకుప్పం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ తదితరులు హాజరయ్యారు.తదనంతరం పలువురు లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు కోఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ, వ్యవసాయ మండల సలహా సంగం చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి, సురుటపల్లి ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు మునివేలు , ప్రభుత్వ ఆసుపత్రి సలహా సంగం సభ్యులు గోవిందస్వామి, ఎంపీటీసీలు సరవన, బాలయ్య,సర్పంచు రవి రెడ్డి,శేఖర్,వైఎస్ఆర్సిపి నాయకులు గురునాథం,రమణ, సన్నాసయ్య,రాబర్ట్,పునీత్ కుమార్, రాబిన్,దాసుకుపం పీహెచ్సీ ఎంపిహెచ్ఓ సుబ్రహ్మణ్యం,ఆరోగ్యశ్రీ తిరుపతి డివిజన్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు,స్థానిక ఆరోగ్య మిత్ర మునెమ్మ, ఏఎన్ఎం మేరీ, పలువురు లబ్ధిదారులు గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేచే విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ

విశాలాంధ్ర -చిత్తూరు :రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు చిత్తూరు నగరంలోని గిరింపేట మున్సిపల్ హైస్కూల్లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు 8వ తరగతి నుండి ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు డాక్టర్లు, శాస్త్రవేత్తలు అవ్వాలన్న గోల్స్ పెట్టుకొని చదువు కోవాలని బాల బాలికలకు సూచించారు.జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కిట్టుతో బుక్స్, యూనిఫారం, షూస్, సాక్సలు, బ్యాగు, 8 వతరగతి చదివే పిల్లలకు బైజుస్ టాబ్స్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ విజయేంద్ర రావు డిప్యూటీ డీఈఓ చంద్రశేఖర్, యం ఈ ఓ.సెల్వరాజ్,పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చౌడేపల్లి : రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదినం సందర్భంగా చౌడేపల్లి బస్టాండ్‌లో 52 కేజీల కేక్ కట్ చేసి అదేవిధంగా సుమారు 1000 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి ఎంపీపీ గాజుల రామ్మూర్తి జడ్పీటిసి దామోదర్ రాజుమాజీ బోయకొండ ఆలయ కమిటీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ మండల పార్టీ అధ్యక్షులు అంజి బాబు మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి నరసింహారెడ్డి యాదవ్ పిఎసిఎస్ అధ్యక్షులు రవిచంద్ర రెడ్డి మాజీ ఎంపీపీ రెడ్డి ప్రకాష్ మాజీ ఎంపీపీ రుక్మినమ్మ విజయ వాణి ప్రింటర్స్ అధినేత సుధాకర్ మూర్తి రాజంపేట చిత్తూరు వైఎస్ఆర్సిపి యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిద్దింటి కిషోర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

క్లిష్టమైన లెక్కలు వేద గణితంతో సులభం

విశాలాంధ్ర-కార్వేటినగరం : క్లిష్టమైన లెక్కలు వేద గణితంతో సులభంగా చేయవచ్చని వెదురకుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత విభాగాధిపతి డాక్టర్ ఎస్.రుష్మ పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్రా విభాగాధిపతి డాక్టర్ ధనంజయ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా, విద్యార్థులకు వేద గణితం పై వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రుష్మ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో గణితం చాలా కీలకమని, వేద గణితంలోని సులభ సూత్రాలను విద్యార్థులకు వివరించారు. డాక్టర్ ధనంజయ రెడ్డి మాట్లాడుతూ గణితం మానవ జీవితాలను ప్రభావితం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బాల సుబ్రమణ్యం ఆచారి, సీఎన్.లత, హరిబాబు, శివరామకృష్ణ, జోగి ప్రసాద్, లావణ్య, భార్గవి, జేకేసి మెంటర్ టి.లోకేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలను నిర్మూలను విద్యార్థులు కృషి చేయాలి

విశాలాంధ్ర-కార్వేటినగరం: మూఢ నమ్మకాలను నిర్మూలించి నవ సమాజ నిర్మాతలుగా విద్యార్థులు రాణించాలని మండల విద్యాశాఖ అధికారి విజయ కుమార్ అన్నారు. గురువారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేది ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పరీక్షలకు ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న వి జ్ఞానాన్ని వెలికి తీసేందుకు ఈ పోటీలు ఎంతో దోహదపడుతుందన్నారు.అనంతరం ఈ పోటీల్లో శ్రీలక్ష్మీనరసింహా పాఠశాల మొదటి స్థానంలో నిలిచిందని, అదే విధంగా కార్వేటినగరం బాలికల ఉన్నత పాఠశాల ద్వితీయస్థానంలోను, కేఎం పురం ఉన్నత పాఠశాల తృతీయస్థానంలోను విజేతలుగా నిలిచిందన్నారు. అనంతరం పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీలు, ప్రసంసా పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 మనోజ్కుమార్ జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, మండల కార్యదర్శి శేఖర్.హెచ్ఎం గాయత్రీదేవి. ఉపాధ్యాయులు వెంకటరత్నం, గుర్రప్ప పలువురు పాల్గొన్నారు.

మృతుంజేశ్వర స్వామి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండల కేంద్రమైన చౌడేపల్లి లోని అభీష్టద మృత్యుంజయ శ్వర స్వామిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి సరస వెంకట నారాయణ బట్టి దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు కుమారస్వామి మహేష్ స్వామి లు న్యాయమూర్తి దంపతులు కుటుంబ సభ్యులను పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదం స్వామివారి పవిత్ర తీర్థప్రసాదాలు వినియోగం జరిగింది సింగిల్ విండో మాజీ ఉపాధ్యక్షుడు కడియాల రాజన్న కడియాల మహేష్ బాబు రఘు స్వామి తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడులో ఘనంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడులో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.గురువారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకుని పట్టణంలోని డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగింది.ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం,సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి,వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్ తదితరులు హాజరయ్యారు.ఈ నేపథ్యంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు, కార్యకర్తల మధ్య ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ రాష్ట్రంలో పేద వర్గాల ఆర్థిక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ బాలాజీ రెడ్డి .మండల పరిషత్ కోఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ,మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,సురుటుపల్లి ధర్మకర్తల మండలి ఆలయ సభ్యుడు మునివేలు, నాగలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంశి రెడ్డి,ఎంపీటీసీలు బాలయ్య, సరవన,సర్పంచులు రవి రెడ్డి శేఖర్,మునస్వామి,వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీరాములు రెడ్డి, శ్రీధర్ రెడ్డి,రమణ,రాబర్ట్,పునీత్ కుమార్,రాబిన్,ఆనంద్, వెంకటేశ్వర్లు, ఆరూరు శేఖర్,ఎంపీ రవి,ఆనంద రెడ్డి,టెంకాయ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలగుంట శ్రీ కల్యాణ వెంకన్న ఆలయంలో.. వైకుంఠ ఏకాదశికి సర్వం సిద్ధం..!

- వైకుంఠ ద్వారంతో సిద్ధమైన ప్రత్యేక ఏర్పాట్లు
- ఆలయం వద్ద పోలీసులచే పటిష్ట భద్రత
- భక్తులను ఆకర్షిస్తున్న పుష్పాలంకరణ
- కనువిందు చేస్తున్న స్వాగతం తోరణాలు
- నిరంతరం పర్యవేక్షణలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. తిరుపతి పరిసర ప్రాంతాల నుంచి ఆలయానికి భక్తులు భారీగా చేరుకునే అవకాశం ఉన్నందున ఆలయంలో విశేష పుష్పాలంకరణ, పచ్చని తోరణాలతో సరి కొత్త శోభను సంతరించారు ఆలయ పరిసరాలతో పాటు గ్రామ శివార్ల నుంచి రంగుల విద్యుత్ దీపాలు, రక రకాల పుష్పాల అలంకరణతో అందంగా ముస్తాబైంది. భక్తుల రద్దీకి తగినట్లు ఆలయం వద్ద పటిష్ట క్యూలైన్లు ఏర్పాటు చేశారు. భక్తుల మధ్యన తోపులాట, తొక్కిసలాట లేకుండా పటిష్ట క్యూలైన్లు ఏర్పాటు చేశారు. తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనానికి వెళ్ళలేని భక్తులు అందరూ తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామిని దర్శించేందుకు వచ్చారు. ఆలయం వద్దకు భారీగా చేరుకునే సాదరణ భక్తులకు, ప్రముఖులకు క్రమ పద్దతిలో దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. శనివారం ఉదయం 4 గంటలకు వైకుంఠ ద్వారం ప్రారంభం ఈనెల 23వ తేదీన వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శనివారం తెల్లవారు జామున 4 గంటల నుంచి వైకుంఠ ద్వారం ప్రారంభిస్తారు. వైకుంఠ ద్వార దర్శనంకై ఆలయం వద్దకు తరలివచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు పటిష్ట ప్రణాళికతో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్ ఆధ్వర్యంలో ఎంఆర్ పల్లి పోలీసులు ఇప్పటికే పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలు... తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు తెలుగు తల్లి విగ్రహం నుంచే వాహనాలకు అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నారు. టీటీడీ డెయిరీ ఫాం ఆవరణలో వాహనాలు పార్క్ చేసేందుకు స్థలాన్ని ఏర్పాటు చేశారు. అలాగే జాతీయ రహదారిపై నుంచి తుమ్మలగుంట ఆలయంకు వచ్చే వాహనాలను తుమ్మల గుంట వైఎస్ఆర్ క్రీడా ప్రాంగణం వద్ద నిలిపేందుకు వీలుగా పోలీసులు పార్కింగ్ స్థలాలను సిద్ధం చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా గ్రామస్తులు, శ్రీవారి భక్తులు పార్కింగ్ స్థలాల్లో మాత్రమే తమ వాహనాలను పార్క్ చేసి సహకరించాలని పోలీసు ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సుబ్రహ్మణ్యస్వామి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు

తుడా ఛైర్మన్ : చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -పాకాల : పాకాల పట్టణ సమీపంలోని ఊట్లవారిపల్లి ఆనందగిరి వల్లీ సమేత సుబ్రమణ్య స్వామి ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. గురువారం సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ఆవరణలో 14 లక్షల రూపాయలతో నిర్మించనున్న వంటశాల, 45 లక్షల రూపాయలతో నిర్మించనున్న సమావేశ మందిరానికి మోహిత్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని దీనికి తన వంతు సంపూర్ణ సహకారాలు అందిస్తానన్నారు. పార్కు , పార్కింగ్ స్థలాల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులపై ఆలయ ఛైర్మన్ పట్టాభి రెడ్డి , ఈవో యువరాణిలతో చర్చించారు. అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. అంతకు మునుపు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌరీ శంకర్ ,ఎంపీటీసీ సురేష్ , వైకాపా నాయకులు కేశవమూర్తి రెడ్డి, భాస్కర్ నాయుడు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

53,000 మంది మహిళలకు దుస్తులు పంపిణీ

ఉదారతను చాటుకున్న విజయానంద రెడ్డి

విశాలాంధ్ర- చిత్తూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని చిత్తూరు నియోజకవర్గంలోని 53000 మంది మహిళలకు బట్టలను ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానంద రెడ్డి ఉచితంగా పంపిణీ చేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీసెట్ ఎదురుగా ఉన్న అయ్యప్ప గార్డెన్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా చిత్తూరు నగరం మహిళతో కిటకిటలాడింది. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా గ్రామాలు, డివిజన్ల వారిగా ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసి మహిళలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానంద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. మహిళలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి తన ప్రత్యేకతను చాటుకున్నారని ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన పుష్కరించుకుని చిత్తూరు నియోజకవర్గంలోని 53 వేల మంది మహిళలకు దుస్తులు పంపిణీ చేయాల నిర్ణయించి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు, నగర మేయర్ అముద, తదితర నేతలు పాల్గొని విజయానంద రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యల మహిళలు పాల్గొన్నారు .

సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలి

ఎస్టియు నాయకులు

విశాలాంధ్ర-తిరుపతి : సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని ఎస్టియు నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెండవ రోజు నిరవధిక సమ్మెలో పాల్గొని వారు సంఘీభం తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్టియు నాయకులు మునికృష్ణ నాయుడు మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని కేడర్ల ఉద్యో గుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు.దాదాపు 12 సంవత్సరములుగా ఎస్ఎస్ఎ లో పనిచేస్తూ చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారిన పరిస్థితుల్లో విధుల్లో ఉండాల్సిన వాళ్లు రోడ్డుపైకి రావడం చాలా బాధాకరమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వెంటనే చొరవ తీసుకుని వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు తగు చర్యలు తీసుకుని వారికి కనీస వేతనాన్ని చట్టాన్ని అమలు చేసి,వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా,భద్రత ఇవ్వాలని ఆయన కోరారు.ఆయనతో పాటు ఎస్టియు నాయకులు జగన్నాథం, మురళి కృష్ణలు సంఘీభావం తెలిపిన వారిలో ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన డిజిటల్ విద్యా విధానం

తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర - చంద్రగిరి: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డిజిటల్ విద్యా విధానం అందించేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి సంకల్పించారని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. అందుకు ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేశారని వెల్లడించారు. ముఖ్య అతిథిగా తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరై గురువారం చంద్రగిరి ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు హ్యాపీ హ్యాపీ బర్త్డే జగన్ మామయ్యా అంటూ పెద్దగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మెన్. మాట్లాడుతూ సీఎం జగన్ విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకొచ్చి భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేశారని కొనియాడారు. నాడు - నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని తెలిపారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, ప్రాథమిక స్థాయి నుంచి ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన, డిజిటల్ మౌలిక వసతులు కల్పించారని వెల్లడించారు. బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు, నివసించే ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మీ జగన్ మామయ్యే సీఎం గా వస్తారని తెలియజేశారు. ఉచిత ట్యాబ్ లు అందుకున్న విద్యార్థులు సంతో షం వ్యక్తం చేశారు. చంద్రగిరి పాఠశాలలో విద్యార్థినులు తల్లిదండ్రులతో విచ్చేసి ట్యాబ్ లు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఎంపీపీలు,సర్పంచ్లు,ఎంపిడిఓ లు, తహశీల్దార్ లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయాలకు 51 మంది విశ్వం విద్యార్థుల ఎంపిక

3వ జాబితా ఫలితాల్లో మరో 2 మంది విశ్వం విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-తిరుపతి : జాతీయ స్థాయిలో 2023-2024 విద్యా సంవత్సరానికి జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ పరీక్ష ఫలితాల్లో తిరుపతి విశ్వం విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యదిక సీట్లు సాదించారు. మొదటి మరియు 2వ జాబితా ఫలితాల్లో 49 మంది విద్యార్థులు ఎంపిక అయారు.ఈ రోజు విడుదలయిన 3వ జాబిత ఫలితాల్లో వెంకట మోహన్ కృష్ణ, నిశంత్ లతో పాటు మొదటి జాబితా ఫలితాల్లో ఎన్.తనీష్, కే.నీలేష్ రోషన్,ఎడ్డల జాన్సీ,ఓంకార్, ఈ.జనిత్ కే.హర్షిత్,బీ.చందు ప్రజ్వల్,జీ.కార్తీకద్యుతి, బీ.హే మంత్ కుమార్,పీ.జ్ఞానేంద్ర రెడ్డి,ఎం.తీర్థ, టి.పీ.రాజ్ ప్రియన్,జే.శసంక్,ప్రణీత్, ఏ.నిఖిల్ మనీష్ తదితరులతో పాటు 51 మంది విశ్వం విద్యార్థులు సీట్లు సాధించారని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వ నాథ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను విశ్వం విద్య సంస్థల అధినేత డా౹౹యన్. విశ్వ నాథ రెడ్డి మరియు అకడమిక్ డైరెక్టర్ యన్. విశ్వ చందన్ రెడ్డి,కరస్పాండెంట్ యన్. తులసీ విశ్వనాథ్ లు విద్యార్థులను అభినందించారు .ఈ కార్యక్రమంలో విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా జాతియ స్థాయిలా జరిగే సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు తమ సంస్థలో శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులు మరియు ర్యాంకులను విశ్వం విద్యార్థులు సాదిస్తునట్ల తెలియచేశారు.

గ్రామాధికార పునరుద్ధరణ సర్వే పక్కాగా చేయాలి

: సీనియర్ సివిల్ జడ్జి కరుణ్‌కుమార్

విశాలాంధ్ర -చిత్తూరు : గ్రామాధికార పునరుద్ధరణ కార్యక్రమం పై పక్కాగా సర్వే చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి . కరుణకుమార్ పేర్కొన్నారు.గురువారం చిత్తూరు లోని జిల్లా మహిళా సమాఖ్య సమావేశం నందు డీఆర్డీఏ పి డి.డీఎం కె తులసి తో కలసి మండల జిల్లా సమాఖ్య సభ్యుల తో నిర్వహించిన సమావేశానికి జిల్లా సీనియర్ జడ్జి కరుణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాధికార పునరుద్ధరణ సర్వే కార్యక్రమంలో గ్రామాలలో కావలసిన మౌలిక వసతులైన నీటి సౌకర్యం,డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ సదుపాయం స్కూలు, రేషన్ కార్డులు జీవనోపాదులకు సంబం ధించిన వాటి గురించి సర్వే పారదర్శకంగా చేసి పంపించాలన్నారు. వీటికి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు వస్తాయని ఈ నిధులతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు.జిల్లా సమాఖ్య సభ్యులతో గ్రామాల్లో పేదరికానికి గల కారణాలు, పేదరిక నిర్మూలన చేయుటకు ఎలాంటి చర్యలు చెప్పటితే పెదరికమును తొలిగించవచ్చునని వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో చిత్తూరు డిఆర్డిఏ పిడి తులసి మాట్లాడుతూ గ్రామస్థాయిలో సభ్యులు మహిళల సంఘ సమావేశంలో మహిళల అభివృద్ధి వంటి విషయాల చర్చించుకో వలన్నారు. మహిళలు సమస్యలను ధైర్యంతో పరిస్కారించు కోవాలని, ఆదాయ అభివృద్ధి గురించి చర్చించాలన్నారు. జీడీ నెల్లూరు మండలం లో ఒక సంఘ మహిళ 50 లక్షలతో గానుగ మిషన్ పెట్టి దాంతో వచ్చే ఆదాయ తో అభివృద్ధి చెందుతున్నది.ఇలా సంఘం లోని ప్రతి మహిళ ఎదో ఒక్కదాని తో ఆర్థిక అభివృద్ధి ఆదాయ మార్గాలను పెంపొందించు కొని అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఐబీడీపీఎం. వెంకటేష్, ఫైనాన్స్ డిపిఎం. రవి, ఏపిఎంలు నీరజ, అరుణ, హేమ, అనురాధ ఖాదరవల్లి మండల జిల్లా సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తుడా సెక్రటరీగా జి.వెంకట నారాయణ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ(తుడా) సెక్రటరీ గా జి.వెంకట నారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, వీసీ హరికృష్ణ కు పుష్పగుచ్చం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో తుడా ఛైర్మెన్ శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతి రూరల్ ఎంపిడిఓ గా జి.వెంకట నారాయణ పదోన్నతి పై జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ గా వైఎస్సార్ కడప జిల్లా కు బదిలీపై వెళ్ళారు. తిరిగి అక్కడ నుంచి తుడా సెక్రటరీ గా బదిలీపై వచ్చారు. తుడా సిబ్బంది, పంచాయతీ అధికారులు పలువురు తుడా సెక్రటరీకి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక్కడ పనిచేస్తున్న సెక్రటరీ లక్ష్మీ మాతృ సంస్థ రిపోర్ట్ చేసుకోనున్నారు.